17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 06 మే 2024 | పేజీలు 10

## రాష్ట్రంలో ధర్మాన్ని గెలిపించేందుకు
# అంతా సిద్ధమవ్వాలి

- ధర్మవరం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం

- పోలవరం పూర్తిచేసి.. హంద్రీనీవాతో అనంతపురంలో ప్రతి ఎకరాకు నీళ్లిస్తాం
- పోలవరం పూర్తిపై ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు
- భూమి అమ్ముకోవాలన్నా జగన్ అనుమతి కావాలంట

ధర్మవరం మేజర్ న్యూస్: రాష్ట్రంలో, దేశంలో వచ్చేది ఎన్డీయే ప్రభుత్వ మేనని, ప్రధానిగా మళ్లీ మోదీయే



వస్తారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ధర్మాన్ని గెలిపించేందుకు అంతా సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ధర్మవరం ప్రజాగళం సభలో కేంద్రంహోంమంత్రి అమిత్ షా తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు

మిగతా 2లో

---

## కూటమికి ఓటమి
# తప్పదా..?

మూడు మండలాలు.. మూడు ప్రధాన పట్టణాల సమాహారమైన గుంతకల్లు నియోజకవర్గంలో ఈసారి సైకిల్ పార్టీ రయ్యమని దూసుకెళ్తుందని అందరూ భావించారు. పార్టీ బీఫామ్ తెచ్చుకున్నవారు ఎవరినైనా విజయం వరిస్తుంది అనుకున్నారు. అందుకే గుంతకల్లు నియోజకవర్గం టికెట్‌కు ఎన్నడూ లేనంత డిమాండ్ ఏర్పడింది. టిడిపి నుండి మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్‌తో పాటు వెంకట శివుడు యాదవ్ తదితర నేతలు టికెట్ కోసం పట్టుబట్టారు. అయితే అధినేత చంద్రబాబు నాయుడు వైసీపీ నుంచి మాజీ మంత్రిని దిగుమతి చేసుకొని ఆయనపై ఎక్కడలేని విశ్వాసంతో గుంతకల్లు అభ్యర్థిత్వాన్ని కట్టబెట్టారు. ఆ సమయంలో ఆగ్రహ జ్వాలలు ఉవ్వెత్తున ఎగిసి పడినా.. టీ కప్పులో తుఫాను లాగా చల్లారిపోయాయి.

అమరావతి, మేజర్ న్యూస్

- ఓట్ బ్యాంక్ లేని నాయకులతో చెట్టాపట్టాల్..
- గుంతకల్‌లో వర్కౌట్ కానీ జయరాం స్ట్రాటజీ...
- గెలుపు సునాయాసం అనుకున్న సైకిల్ పార్టీకి కష్టకాలం...
- తీరు మారకపోతే ఓటమి తప్పదంటున్న కరుడుగట్టిన కార్యకర్తలు..

టికెట్ ఆశించిన ముఖ్య నేతలకు టిడిపి అధిష్టానం తాజాగా పార్టీ పదవులను కట్టబెట్టింది. ఇక తన రాజకీయ చాతుర్యంతో విజయాన్ని కైవసం చేసుకోవలసిన గుమ్మనూరు తనదైన డివైడ్ అండ్ రూల్ ఫార్ములా పాటించడంతో ఐక్యతకు నిదర్శనంగా ఉన్న గుంతకల్లు దేశం పార్టీ నిట్ట నిలువునా చీలిపోయింది. సీనియర్లను పక్కనపెట్టి తనకు భజన చేసే ఓటు బ్యాంకు లేని కొందరు నేతలతో చెట్టా పట్టాలేసుకొని ప్రచారానికి వెళుతుంటే ఆశించిన ఆదరణ ఆమడ దూరంలో నిలుస్తోంది. టిడిపి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భర్తను కాదని కొత్త వ్యక్తికి ఆ వార్డు బాధ్యతలు అప్పగించడంతో వాగ్వాదం కాస్త కుమ్ములాటలు వరకు వెళ్ళింది. ప్రత్యక్షంగా ఉన్న జయరాం తనదైన శైలిలో సర్ది చెప్పే ప్రయత్నం చేసినా

03 పేజీలో



### గుమ్మనూరుకు గెలుపు గుబులు...!!

- పచ్చగా ఉన్న పార్టీని రెండుగా చీల్చి...
- సీనియర్లను పక్కన పెట్టడంతో పార్టీలో వర్గ విభేదాలు...
- గుమ్మనూరు బంధువంటూ ఆ విలేఖరి.. తమ్ముడినంటూ మరో వ్యక్తి చేతివాటం

---



### తాడిపత్రికి ప్రపంచ స్థాయి
## గుర్తింపు సాధించడమే లక్ష్యం
### తాగునీటి సమస్య లేకుండా తీర్చిదిద్దుతాం

- సమస్యలు లేని తాడిపత్రి లక్ష్యం
- బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీల అభివృద్ధికి జగన్ రెడ్డి చేసింది ఏమీ లేదు : జేసీ అస్మిత్ రెడ్డి

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్: ప్రపంచ స్థాయిలో తాడిపత్రి అభివృద్ధి సాధించడం నా లక్ష్యం అంటూ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి తాడిపత్రి పట్టణంలో ప్రజా సంగ్రామ యాత్రతో ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ప్రజా సంగ్రామయాత్రలో భాగంగా పట్టణంలోని నందల పాడు, ఆంజనేయ మణ్యం, పీర్ల మణ్యం, గాంధీనగర్, పాతకోట, టైలర్స్ కాలనీ, కాలవ గడ్డ నందు ఎన్నికల

మిగతా 02

---



# శాంతమ్మను.. సాకలేం..!!

### ఎక్కడా రూపాయి ఖర్చు పెట్టని వైనం..

మాకెందుకు ఈ ఖర్మ అంటున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు

ఇలాగైతే ఆమె గెలుపు కష్టమే.. వైకాపా నాయకుల అంతర్మథనం

విజయవాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి

హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గానికి వైసిపి తరపున పోటీ చేసేందుకు ఎంతో మంది ఆసక్తి చూపుతున్నా వారందరినీ కాదని పొరుగు రాష్ట్రం కర్ణాటక కు చెందిన శాంతమ్మకు పట్టు పట్టి మరీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంపీ టికెట్ కేటాయించారు. కర్ణాటకలో పార్లమెంట్ సభ్యురాలిగా మాజీ మంత్రి శ్రీరాములు సోదరి కావడంతో వైసీపీకి చెందిన పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ అభ్యర్థులు సంబరపడ్డారు.

**సీన్ కట్ చేస్తే...** ఆమె ధారాళంగా ఖర్చు చేయకపోవడంతో అభ్యర్థులు గగ్గోలు పెడుతున్నారు. ఎక్కడ ప్రచారానికి వెళ్లిన ఆమె వెంట పట్టుమని పదిమంది కూడా లేకపోవడంతో మాకు ఇదేమి కర్మ అంటూ వాపోతున్నారు. హిందూపురం పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో ఎంపీ అభ్యర్థి పర్యటిస్తోంది. ఏ నియోజకవర్గంలో పర్యటించిన ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎంపీ అభ్యర్థిని రాకను విసిగించుకుంటున్నారు. కేవలం ఒక్క రూపాయి కూడా

03

---

న్యాయస్థానంలో కేసున్నా... బలవంతంగా సివిల్ పంచాయతీ




అనంత రూరల్ స్టేషన్లో...
# న్యాయాన్ని 'అ'మ్మేస్తాం..!

ఆ ఎమ్మెల్యే ముఖ్య అనుచరులమని హల్ చల్

- బాధితులకు బహిరంగంగా చెప్పేస్తున్నా ఓ సర్కిల్ అధికారి...
- అక్రమ కాసులకు దాసోహం అన్యాయనికి నిలయంగా రక్షకభటుల కార్యాలయం...
- అధికార పార్టీ ఓ నేత కాళ్ల వద్ద కార్యక్రమాలు...
- నేరుగా ఉన్నతాధికారులకే నివేదికలు పంపుతున్న పలువురు బాధితులు...
- జిల్లా ఎస్పీ అయినా న్యాయం చేసేరా...

04



- ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి కమరుపల్లి

అమరావతి, మేజర్ న్యూస్

ప్రజల మాన ప్రాణ ధన వస్తు ఆస్తులను కాపాడాల్సిన రక్షక భటులే హద్దులు మీరి భక్షకులు గా మారుతుంటే బాధితు ల గోడు వినేదెవ్వరు..? ప్రజలు పన్నుల రూపేణా కట్టే మొత్తాలను జీతాలుగా తీసుకునే ఖాకీల్లో కొందరు అక్రమ కాసుల కోసం న్యాయాన్ని అ..మ్మేస్తున్న ఉదంతాలకు ఇదో ఉదాహరణ. అనంతపురం రూరల్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లో బాధితులకు న్యాయం చేయకపోగా ఓ సర్కిల్ అధికారి స్టేషన్లోనే దుప్పటి పంచాయితీ పెట్టేశారు. బాధితులు తమకు అన్యాయం జరుగుతోందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చి మూడు రోజులు కావస్తున్నా.. ఎలాంటి చర్యలు తీసుకోకపోగా..

## కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మర్యాదపూర్వకంగా కలిసిన కొనకొండ్ల రాజేష్...

### ధర్మవరం.. ఉరవకొండ నియోజకవర్గాల్లో ప్రచారానికి షా అభినందన..



**కూడేరు, మేజర్ న్యూస్:** భారత హోం శాఖ మంత్రి అమిత్ షా 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గంలో పర్యటించారు. ఆదివారం ప్రచార సభ కు బయల్దేరేముందు హెలిపాడ్ లో ఉరవకొండ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ కొనకొండ్ల రాజేష్ హోమ్ మినిస్టర్ అమిత్ షా ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికారు. ఉరవకొండ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి రాజేష్ కృషిని ఆయన కొనియాడారు. ధర్మవరం బిజెపి అభ్యర్థి సత్యకుమార్ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. ఇప్పటికే కొనకొండ్ల రాజేష్ ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండల ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఇదే సందర్భంలో ఉరవకొండ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి పయ్యావుల కేశవ్ విజయం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. రాజేష్ ను ఈ సందర్భంగా అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు.

## నూతన గ్రేడ్ టొయోటా రూమియన్‌ను పరిచయం చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటర్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** టొయోటా కిర్లోస్కర్ మోటర్ ను అధికారికంగా టొయోటా రూమియన్ యొక్క కొత్త గ్రేడ్ జి- ఏటి ధరతో పాటు ఈ- సివిఎన్జి బుకింగ్‌లను తిరిగి తెరిచినట్లు అధికారకంగా ప్రకటించింది. కొత్తగా విడుదల చేసిన జి- ఏటీ వేరియంట్ దాని సాటిలేని స్థలం, సౌకర్యం, అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన ప్రీమియం బాహ్య డిజైన్‌తో రూమియాన్ యొక్క మార్కెట్ ఆమోదాన్ని మరింత పెంచుతుందని భావిస్తున్నారు. అత్యంత ఆకర్షణీయ మైన ఎక్స్-షోరూమ్ ధర రూ. 13,00,000. డెలివరీలు మే 5 నుండి ప్రారంభమ వుతాయని భావిస్తున్నారు. వినియోగదారులు రూ.11,000 బుకింగ్ రుసుముతో ఏదైనా అధీకృత డీలర్‌షిప్‌లలో లేదా ఆన్‌లైన్‌లో వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు అని టీ కే ఎం వైస్ ప్రెసిడెంట్ - సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్, శబరి మనోహర్ తెలిపారు.

## టీడీపీ అభ్యర్థికి మద్దతుగా వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన 40కుటుంబాలు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఈరన్న, బాలయ్య, ఈశ్వరమ్మ, రాధమ్మ, మమత, సన్న ఈరప్ప, అశోక్, లింగప్ప, వన్నూ రప్ప, జయన్న, బ్రహ్మయ్య, అంజనప్ప, మాల తిప్పేస్వామి, వడ్డే అంజనప్ప, నరసింహప్ప, రాజప్ప, రామాంజినప్ప, బోయ ఆంజనేయులు మాల ఈరన్న జగదీష్, జయన్న, హరిజన హనుమన్న, తిప్పేస్వామి, ఈశ్వరప్ప, రామాంజినప్ప ల వైసీపీ కుటుంబాలు కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీకి మద్దతుగా తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకుని పార్టీలోకి చేరారు.

## లౌకిక వాదాన్ని వినిపిద్దాం.. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం...

**- సిపిఎం ప్రాంతీయ సభలో నేతల పిలుపు...**

**- అభివృద్ధి అజెండాతో ముందుకెళదాం.. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వజ్జల మల్లికార్జున**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** లౌకిక వాదాన్ని వినిపిద్దాం ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం అని పలువురు నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ద్వారక చలమారెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రజల అజెండానే.. ఎన్నికల అజెండా కావాలి పేరిట సిపిఎం ప్రాంతీయ సభ నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ ఎం ఏ బేబీ, సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సయ్యద్ అజీజ్ పాషా, ఏఐసిసి కార్యవర్గ సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ ఎన్ రఘువీరారెడ్డి, మాజీ మంత్రి సింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి శైలజానాథ్, రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి ఆది ఆంధ్ర శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. సంక్షేమం పేరిట అభివృద్ధిని విస్మరించారని మండిపడ్డారు. పొత్తులతో ముందుకొస్తున్న భారతీయ జనతా పార్టీని చిత్తు చిత్తు చేయాలన్నారు. లౌకికవాదం.. ప్రజాస్వామ్య పరిరక్షనే ప్రధాన అజెండాగా ముందుకెళ్తున్న ఇండియా కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతపురం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వజ్జల మల్లికార్జున మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకుంటే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా వస్తుందన్నారు. అభివృద్ధి అజెండాతో ముందుకెళ్తున్న ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని మల్లికార్జున విజ్ఞప్తి చేశారు. అనంతపురం అర్బన్ అభ్యర్థి జాఫర్ మాట్లాడుతూ... వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనంతనగరంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేద న్నారు. సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు.

## రాష్ట్రంలో ధర్మాన్ని గెలిపించేందుకు

# అంతా సిద్ధమవ్వాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

నాయుడు మాట్లాడు తూ..."ధర్మవరం ప్రజల్ని చూస్తుంటే ఎండలే భయపడుతున్నాయి. కూటమి కార్యకర్తలతో ధర్మవరం దద్దరిల్లింది. ప్రజలు అభివృద్ధి దిశగా అడుగులు వేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. దుర్మార్గుడు జగన్ రెడ్డిని శాశ్వతంగా ఇంటికి పంపాలన్నారు. పోలవరాన్ని పూర్తి చేసేందుకు ప్రధానమంత్రి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పుడు అమిత్ షా కూడా చెప్పారు. అవినీతికి పాల్పడి జగన్ పోలవరంను నాశనం చేశారు. అధికారంలోకి వచ్చాక పోలవరాన్ని పూర్తి చేస్తాం. హంద్రీ-నీవా పూర్తిచేసి అనంతపురంలో ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే బాధ్యత మాది. హంద్రీ-నీవా, గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేయడం వల్ల కియా మోటర్స్ వచ్చింది. ప్రతి ఎకరాకు నీళ్లిచ్చి ఉంటే అనంతపురం బ్రహ్మాండంగా అభివృద్ధి జరిగేది. పోలవరం ప్రాజెక్టును గోదావరిలో కలిపేసిన దుర్మార్గుడు ఈ జగన్మోహన్ రెడ్డి. అనంతపురంను హార్టికల్చర్ హబ్ గా మార్చుతాం.. 90 శాతం సబ్సీడీతో అనంతపురాన్ని హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతానన్నారు. రానున్న వారం రోజులు చాలా ముఖ్యం..ఈ వారంలో ఓడిపోతామని జగన్ రెడ్డి అర్థమైంది. సర్వేలన్నీ ఏకపక్షంగా ఎన్డీయే కూటమికి అనుకూలంగా వస్తున్నాయి.
రాష్ట్రానికి పట్టిన శని మే 13తో విరగడైపోతుంది.

### ధర్మవరానికి ఈ హామీలు ఇస్తున్నా.

చేనేత కార్మికులకు కామన్ వర్క్ షెడ్లు ఏర్పాటు చేస్తాం. పెండింగ్ లో ఉన్న టిడ్కో ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తాం. జిల్లేడుపల్లి ప్రాజెక్టు నిర్వాసితలకు పరిహారం చెల్లిస్తాం. చిత్రావతి నదికి ఆనుకుని ఉన్న పొలాల్లో అక్రమంగా జరుగుతున్న ఇసుక తవ్వకాలను అరికడతాం. రాబోయే రోజులన్నీ మంచి రోజులే...మంచి శకునాలే..గెలుపు మనదే...ప్రమాణ స్వీకారానికి ముహూర్తం పెట్టుకోవడమే తరువాయి అన్నారు.



## విశ్వంలో భారత్ ను అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీసుకురావడమే మోడీ ధ్యేయం

### ధర్మవరం ప్రజా గళం సభలో అమిత్ షా

విశ్వంలో భారతదేశాన్ని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీసుకురావడమే ప్రధాని నరేంద్ర మోడీ ప్రధాన ధ్యేయమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మవరం లోని సిఎన్బి కళ్యాణ మంటపము ఆవరణంలో అశేష జన వాహిని మధ్య ఏర్పాటు చేసిన ప్రజాగలం ప్రచార సభకు ముఖ్య అతిథులుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా, టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు హాజరయ్యారు. ఈ సందర్భం గా అమిత్ షా మాట్లాడుతూ దేశంలో పేదరికం రూపుమాపడానికి ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రతి కుటుంబానికి ఆర్థిక ఆసరా కల్పించడం జరిగిందన్నారు.
జగన్ ప్రభుత్వ హయాంలో మౌలిక సదుపాయాలు పూర్తిగా నిర్వీర్యమైపోగా భూ మాఫియా పెట్రేగిపోయిం దన్నారు. మద్య నిషేధం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ వాటికి తూట్లు పొడిచి అదే మద్యంతో అవినీతికి నిలయంగా మారాడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే అటు కేంద్రంలో నరేంద్ర మోడీ ఇటు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడం వల్లనే సాధ్యమ వుతుందన్నారు. మూడోసారి మోడీ ప్రధానమంత్రిగా హ్యాట్రిక్ పొందడం ఖాయమన్నారు.

## తాడిపత్రికి ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించడమే లక్ష్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రచారం నిర్వహించారు. ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజలు భారీగా



తరలివచ్చి నీరాజనం పలికారు. ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ తాడిపత్రి అభివృద్ధి వైసిపి ఐదేళ్ల పాలనలో డ్రైనేజీ వ్యవస్థ, చెత్త సేకరణ, మంచినీటి సరఫరా, లాంటి మరిన్ని అభివృద్ధి పనులు చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తి విఫలమైందన్నారు. గత 2019 కి ముందు ఉన్న అభివృద్ధిని రెట్టింపు సాధించడానికి కష్టపడి సాధిస్తానని పట్టణ ప్రజలకు మాటిస్తున్నాను అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మంచినీటి సరఫరా సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. తాడపత్రి పట్టణంలో ప్రజలు ఎలాంటి సమస్య ఎదుర్కోకుండా చూడడం నా బాధ్యత అన్నారు. అలాగే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు జగన్ రెడ్డి చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు.ముస్లింలకు రంజాన్ తోఫా, దుల్హన్ పథకం మరిన్ని ముస్లిం అభివృద్ధి పథకాలు జగన్ మోహన్ రెడ్డి రద్దు చేశారన్నారు. జూన్ 5 తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రంజాన్ తోఫా, దుల్హన్ పథకం కొనసాగిస్తామన్నారు. వాలంటీర్ వ్యవస్థ తోనే 3వేలు రూపాయలు ఉన్న పెన్షన్ ని 4వేలు రూపాయలుగా ప్రతి గడపకి అందిస్తామన్నారు. తెలుగింటి ఆడపడుచుల అభివృద్ధికి మహాశక్తి పథకం పేరుతో ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 15 వందల రూపాయలు,తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతున్న వారందరికీ ప్రతి ఒక్కరికి 15వేల రూపాయలు,అలాగే దీపం పథకం ద్వారా యేటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### వైసీపీని వీడి 30 కుటుంబాలు టిడిపిలో చేరిక

తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపే లక్ష్యంగా వైసీపీని వీడి 30 కుటుంబాలు టిడిపిలో చేరారు. పట్టణంలోని పప్పు రోడ్ హరిజనవాడకు చెందిన మాజీ కౌన్సిలర్ బాలరాజు మరియు ఆయనతోపాటు 30 కుటుంబాలు వైసీపీని వీడి జేసీ అస్మిత్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. జేసీ అస్మిత్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాధార%శీ%గా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన అనంతరం కార్యకర్తలు మాట్లాడుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి కూటమి ఎమ్మెల్యేఅభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## అమిత్ షా ను.. చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గం జనసేన బిజెపి టిడిపి కూటమి అభ్యర్థి సత్య కుమార్ ను గెలిపించాలని కోరుతూ ధర్మవరం ప్రచార సభకు హాజరైన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను జనసేన జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. వేదికపై ఆంగ్లంలో జిల్లా పరిస్థితులను వరుణ్ అమిత్ షాకు వివరించారు. అలాగే సాయంత్రం అనంతపురం నగరంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబుకు పుష్పగు చ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి అభ్యర్థుల విజయానికి జనసేన పార్టీ చేస్తున్న కృషిని చంద్రబాబుకు వివరిం చారు. చంద్రబాబును కలిసిన వారిలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి తదితరులు ఉన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన అధికారులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అధికారుల ఆదేశాలు మేరకు సాధారణ ఎన్నికలు -2024 నిర్వహణలో భాగంగా, మండలంలోని ఎఫ్ఎస్‌టి వారి అధ్వర్యంలో రామసాగరం నుండి కళ్యాణదుర్గం చెక్ పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో/ ఎంసిసి అధికారి సుబ్బ రాజు, పోలీసు కానిస్టేబుల్ రామాంజనేయులు పాల్గొనడం జరిగినది.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల సర్వసభ్య సమావేశం సోమవారం 11.00 గంటలకు, స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు, మండల ఎంపీపీ సి పెద్దన్న అధ్యక్షతన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ( ఎన్నికల ప్రవర్తనా నియమావళి నియమ నిబంధనలకు లోబడి (మొడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ - ఎంసిసి) నిర్వహించడం జరుగుతుంది. కావున మండల సర్వసభ్య సమావేశంనకు జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసి సభ్యులు, సర్పంచ్ లు, వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు మరియు పంచాయతి కార్యదర్శులు అందరూ తప్పక హాజరు కావలెనని కోరడమైనది. మండల స్థాయి అధికారులు అందరూ మీమీ శాఖలకు సంబంధించిన తాజా ప్రగతి నివేదికలతో హాజరు కావలెనని కోరడమైనది.

**FORMAT C7**

(for political parties to publish in the newspapers, social media platforms & website of the party)

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedent could not be selected as candidates

(As per the Commission's directions issued in pursuance of the Order dated 13.02.2020 of the Hon'ble Supreme Court in Contempt Petition(C) no. 2192 of 2018 in WP(C) no. 536 of 2011.

Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS**

*Name of Election : **ANDHRA PRADESH STATE LEGISLATIVE ASSEMBLY - 2024**

Name of State/UT : **ANDHRA PRADESH**

1. Name of the Constituency : **157-HINDUPUR**

2. Name of Candidate : **M H ENAYATHULLA**

| Sl. No. | | | |
|---|---|---|---|
| 1. | Criminal antecedents | | |
| | a. | Nature of the offences | 1. Trespassing into the house site.<br>2. Trespassing into the house site.<br>3. Forged documents<br>4. Trespassing into the house site. |
| | b. | Caseno. | 1.Under investigation by Police<br>2.1519/ 2023<br>3.Under investigation by Police<br>4.Under investigation by Police |
| | c. | Name of the Court | 1. Not Applicable<br>2.1-Principal Junior , Civil Judge<br>3. Not Applicable<br>4. Not Applicable |
| | d. | Whether charges have been framedor not (Yes/No) | 1.58/2020 , Hindupur I Town:NO<br>2.334/2023 , Hindupur I Town:NO<br>3.51/2023 , Hindupur II Town :NO<br>4.48/2023, Hindupur II Town : NO |
| | e. | Date of conviction, if any | 1. NOT APPLICABLE<br>2. NOT APPLICABLE<br>3. NOT APPLICABLE<br>4. NOT APPLICABLE |
| | f. | Date of punishment undergone, if any | NOT APPLICABLE |
| | g. | Any other information required to be given | Give details FIR/Case wise. Else write **NOTAPPLICABLE** |
| 2. | There a sons for these-lection of the candidate. Selection shall be with reference to the qualifi-cations, achievements and merit of the candi-date, and not mere "winnability"atthepolls (not more than 100 words) | | Very sincere, widely respected, popular among masses, choice of party workers, contribution to the party and to general public. |
| 3. | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | Has edge over others, charges levelled are not backed are non substantive, case long pending, party believes that outcome will be not adverse etc. |

* In the case of election to Council of States or States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of Constituency.

**Sd/- M H ENAYATHULLA**
**Candidate for Indian National Congress, 157-HINDUPUR**

## కూటమికి ఓటమి తప్పదా..?

▸▸ మొదటి పేజీ తరువాయి

ఫలితం లేకుండా పోయింది. ఇక ఏపీ ఫంక్షన్ హాల్లో టిడిపి నాయకుల ఆత్మీయ సమావేశంలో మాజీ కౌన్సిలర్ కు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడంతో అక్కడినుండి అలిగి వెళ్లిపోయాడు. ఇలాంటివి ఒకటా రెండా.. రోజు జరుగుతున్న తతంగమే అంటూ కరుడుగట్టిన సైకిల్ కార్యకర్తలు పెదవి విరుస్తున్నారు. గెలుపు ఖాయం అనుకున్న గుంతకల్లు నియోజకవర్గం లో గుమ్మనూరు స్ట్రాటజీ బెడిసికొడుతోందని పార్టీ ఆవిర్భావం నుండి టిడిపిని అంటిపెట్టుకొని ఉన్న కార్యకర్తలు వాపోతున్నారు. తన సొంత నియోజకవర్గానికి మంత్రిగా ఉండి ఏమీ చేయలేని వ్యక్తిని తీసుకువచ్చి తమ తలపై రుద్దితే గుంతకల్లు నియోజకవర్గానికి ఏమి చేస్తాడని ప్రజలే బాహాటంగా అంటుండడం టిడిపికి వీస్తున్న వ్యతిరేక పవనాలకు నిదర్శనం. గెలుపు తథ్యం మెజారిటీ ఎంత అన్నదే లాంచనం అనుకున్న గుంతకల్లు నియోజకవర్గంలో చివరికి గుమ్మనూరు వ్యవహార శైలితో గెలుపు ఆశలు గల్లంతవుతున్నాయి. గుంతకల్లు, గుత్తి, పామిడి ప్రధాన పట్టణాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొనిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా గుమ్మనూరు తీరు మారకపోతే కూటమికి ఓటమి తప్పదు అన్న అంచనాకి వస్తున్నారు.

### వైసీపీలోకి కొనసాగుతున్న వలసలు..

గెలుస్తుందన్న టిడిపి నుండి వైసీపీలోకి వలసలు అధికమవుతున్నాయి. అందుకు ప్రధాన కారణం కూటమి అభ్యర్థి జయరాం వ్యవహరిస్తున్న తీరే అన్నది గుంతకల్లు జంక్షన్ కోడై కూస్తోంది. టిడిపి అంటే నరాలు తెంపుకొనే కార్యకర్తలు సైతం జయరాంకు టికెట్ ఇవ్వడంతో నిరుత్సాహంతో తప్పని పరిస్థితుల్లో వైకాపా కండువా కప్పుకుంటున్నారు. ఇప్పటికే ప్రతిరోజు ఏదో ఓ ప్రాంతంలో టిడిపి నుండి వైసీపీలోకి భారీగా వలసలు వెళ్తున్నాయి. పట్టణంలో ని 32వ వార్డుకు చెందిన వైకాపా కార్యకర్తకు ఇటీవల టిడిపి కండువా కప్పినప్పటికీ ఆ వ్యక్తి తనకు ఇష్టం లేదని సాయంత్రానికే వైకాపా కండువా కప్పుకోవడం గుమ్మనూరు పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం. టిడిపిని ప్రాణంగా భావించిన అనేకమంది కార్యకర్తలు బాహటంగానే పెదవి విరుస్తూ పార్టీని వీడుతుంటే.. కక్కలేక మింగలేక పలువురు సీనియర్లు సహాయ నిరాకరణ చేస్తున్నారు. అభ్యర్థి ఎవరైనా సైకిల్ గుర్తు కె తమ ఓటు అనే బలమైన టిడిపి ఓటర్లు కూడా జయరాం ను భరించలేమంటున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

### గుమ్మనూరు బంధువునంటూ అవతారం ఎత్తిన విలేఖరి..

తాను గుంతకల్లు కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం బంధువునంటూ ఓ విలేఖరి హల్చల్ చేస్తున్నాడు. తనతో పాటు మరో విలేకరిని కలుపుకొని పత్రికల యాజమాన్యాలకు డబ్బులు ఇవ్వాలని ఖర్చులు చెప్పి విలేకరులందరికీ మొండి చేయి చూపి పెద్ద మొత్తంలో గుమ్మనూరుకి టోకరా ఇచ్చినట్లు తెలిసింది. ఇలాంటి వారిని వెంటబెట్టుకున్నారు జయరాం.

### కలిసిరాని సామాజిక వర్గం..

బీసీల ఇలాక గుంతకల్లు నియోజకవర్గం. మరి ముఖ్యంగా బోయ వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఇక్కడ ఐక్యతగా ఉంటూ గెలుపు నిర్ణయితలుగా వ్యవహరిస్తున్నారు. దీంతో టీడీపీ అధిష్టానం సైతం బోయ వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన స్థానికేతరుడైనప్పటికీ గుమ్మనూరుకు అభ్యర్థిత్వాన్ని కట్టబెట్టింది. అయితే ఏముంది పుణ్యఫలం.. జయరాం దుందుడుకు వ్యవహార శైలి.. కుల పెద్దలను గౌరవించని నైజం వెరసి గుమ్మనూరుకు సొంత సామాజిక వర్గం కూడా కలిసి రావడం లేదు. ఈ విధంగా వ్యవహరిస్తే సహకరించే ప్రసక్తే లేదని కొందరు బోయ వాల్మీకి ముఖ్య నేతలు బాహాటంగానే అంటుండడం గమనార్హం కాదు కాదు గ్రహనీయం. ఇప్పటికైనా తీరు మారకపోతే కూటమి ఓటమి ఖరారేనని అంటున్నది కరుడుగట్టిన టిడిపి కార్యకర్తలే.

## శాంతమ్మను.. సాకలేం...!!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇంతవరకు ఖర్చు పెట్టలేదని, తమ పై ఆధారపడి ఆమె ప్రచారం చేసుకుంటుం దంటూ పెదవి విరుస్తున్నారు. నియోజకవర్గంలో పర్యటిస్తున్న సమయంలో కనీసం కార్యకర్తలకు భరోసా కూడా ఇవ్వని ఆమెకు ఎందుకు ఎంపీ అభ్యర్థిత్వం అని తప్పు పడుతున్నారు. మాతోపాటు ఆమెకు కూడా ఓట్లు వేయాలని అడగాలన్న కనీసం ప్రజల్లో సానుభూతి లేకుండా పోతుందని వాపోతున్నారు. దాదాపుగా అన్ని నియోజకవర్గాలలో పర్యటించిన ఎంపీ అభ్యర్థి రాకను ఎమ్మెల్యే అభ్యర్థులు లోలోపల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. నియోజకవర్గాల పర్యటన కేవలం పబ్లిసిటీ కోసమే ఆమె ప్రచారం చేస్తోందన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి నియోజకవర్గాలను చుట్టేస్తూ వైసీపీ ఎంపీ అభ్యర్థి శాంతమ్మ కంటే చాలా ముందంజలో ఉన్నట్లు వైసీపీలోని కొందరు నాయకులు పేర్కొంటు న్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కనీసం కార్యకర్తలకు కూడా రూపాయి ఖర్చుపెట్టిన పాపాన పోలేదని.. దిగుమతి నాయకులంతా ఇలాగే ఉంటారని.. గెలిస్తే డబ్బు సంపాదించు కుంటారు ఆపై వెళ్లిపో తారని.. ఓడిపోతే ఇక ముఖం చాటేయడం వారి పనిగా ఉంటుందన్నారు. ఇలాంటి ఎంపీ అభ్యర్థిని మాకు అవసరమా.. ఈమె గెలుపు కోసం మేము పని చేయాలా అంటూ కార్యకర్తలు పెదవి రుస్తున్నారు. ఎంపీ అభ్యర్థిని పనితీరు ఇలాగే కొనసాగితే ఎన్నికల్లో డిపాజిట్ కూడా గల్లంతయి అవకాశం ఉంటుందని పలువురు వైసిపి నాయకులు బాహాటంగానే అంటుంటే... శాంతమ్మను సాకలేమంటూ అభ్యర్థులు తమ సన్నిహితుల వద్ద అంటున్నట్టు సమాచారం.

## లైఫ్ స్టైల్ పికప్ మోడల్ ను విడుదల చేసిన ఇసుజు మోటార్స్ ఇండియా..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శక్తివంతమైన, ఔత్సాహిక భారతీయ వినియోగదా రులకు, జీవనశైలి స్ఫూర్తిని పెంచేందుకు ఆకర్షణీయమైన ఉత్పత్తి శ్రేణిని అందించే ప్రయత్నంలో, ఇసుజు తన సుసంపన్నమైన వ్యక్తిగత ప్యాసింజర్ పికప్లను పరిచయం చేసింది. ఇవి భారతదేశం కోసం భారతదేశంలో తయారు చేయబడినవి. భారతదేశంలో మార్గదర్శకంగా ఉన్న జీవనశైలి పిక్-అప్ విభాగంలో ట్రెండ్ను సెట్ చేయడానికి ఇసుజు నిబద్ధతను నేటి ఆవిష్కరణ వెల్లడిస్తుంది. సరికొత్త వి -క్రాస్ 4, 4 టాప్ వేరియంట్లు ఎక్స్టెరియర్ ల పరంగా సొగసైనప్పటికీ ఇంకా క్లాస్సి ఎలిమెంట్లను కలిగి ఉండి, ఆకర్షణీయతను పెంచుతాయి. ముదురు బూడిద రంగులో స్టైలింగ్ అంశాలు ఫినిషింగ్ కలిగి ఉండటం తో ఈ కాలాతీత ఆకర్షణ సాధించబడింది. ఇవి సూక్ష్మమైనప్పటికీ విజువల్ డైనమిజమ్ని, వైవిధ్యమైన రోడ్ ఉనికిని కలిగి ఉండటం చేత ఈ వాహనాలు మరింత దూకుడుగా కనిపించినప్పటికీ ఇంకా స్పోర్టీగా ఉంటాయి.

## టిడిపి సీనియర్ నాయకులు వైసీపీలో చేరిక

**శింగనమల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగులగుడం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గత 35 సంవత్సరాల నుంచి పార్టీ కోసం



అహర్నిశల కృషి చేసిన వ్యక్తి నాగులగుడం వెంకట రమణ ఆదివారం టిడిపిని వదులు కొని వైసీపీలోకి రాష్ట్ర విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న చేసిన సంక్షేమలు గాని రాష్ట్ర అభివృద్ధి గాని నచ్చడం వల్లే వైసీపీ పార్టీలోకి చేరినట్లు తెలిపారు. అలాగే ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీలకు న్యాయం జరగాలన్న జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. అలాగే జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో సింగనమల నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయ అధిక మెజారిటీతో గెలిపించి జగనన్నకి కానుకగా ఇస్తామని తెలిపారు. మరియు వైఎస్ఆర్ పార్టీ కోసం తమ వంతు కృషి చేసి వైఎస్ఆర్ పార్టీకి తగిన న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సాంబశివరెడ్డి, బొమ్మన శ్రీరామ్ రెడ్డి ,వైఎస్ఆర్ పార్టీ నాయకులు ,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇండియా కూటమి అధికారంలోకి వస్తే...

## రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని మైలారం పల్లి గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన తమ బాధ్యతగా తీసుకుంటామన్నారు. విభజన హామీల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఇంటిలో ఒక మహిళకు ఏడాదికి రూ లక్ష సాయం అందిస్తామన్నారు. ఉపాధి హామీ కూలీలకు రూ.400లు కూలీ పెంచుతామని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఓటర్లకు భరోసా కల్పించారు. ఇండియా కూటమిని బలపరిచి, హస్తము గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంత రూరల్ స్టేషన్లో..

# న్యాయాన్ని 'అ'మ్మేస్తాం...

▸▸ మొదటి పేజీ తరువాయి



● ఉప్పర నారాయణమ్మ



ఇది గతంలో సిఐ విజయ్ భాస్కర్ గౌడ్ అనంతపురం తహసిల్దార్ కు రాసిన లేఖ

ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్ సమక్షంలోనే భూహక్కుదారుల్ని భూ కబ్జా దారులు స్టేషన్ ఆవరణలోనే బహిరంగంగా చంపుతామని బెదిరిస్తున్న స్థానిక పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగకమనదు. ఇది ఎక్కడో మారుమూల జరుగుతున్న వ్యవహారం కాదు. అనంతపురం నగరంలోని జిల్లా కోర్టు ఎదుట ఉన్న రూరల్ పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న తతంగం. తమ బాధను వెల్లబోసుకుంటున్న బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసులు అన్యాయం చేసే వారి పక్క నిలబడి అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారు. ఆ భూకబ్జా దారులు స్థానిక ప్రజాప్రతినిధికి ముఖ్య అనుచరులని, వారు చెప్పిందే ఇక్కడ వేదమని ఆ స్టేషన్ పోలీస్ బాస్ అధికార పార్టీ తొత్తుగా వ్యవహరిస్తూన్న తీరు మొత్తం వ్యవస్థకే మాయని మచ్చను తెచ్చిపెడుతోంది. లోప భూయిష్టంగా తయారవుతున్న ఈ స్థానిక రక్షణ వ్యవస్థలో అన్యాయాలపై గళమెత్తుతున్న వినే పరిస్థితిలో ఏ పోలీస్ అధికారి లేకపోవడంతో బాధితులు తీవ్ర అసంతృప్తితో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. బాధితుల వివరాలను ఒకసారి పరిశీలిస్తే...



అనంతపురం రూరల్ మండల పరిధిలోని కామారుపల్లి గ్రామానికి చెందిన ఉప్పర నారాయణమ్మ ఉప్పర శ్రీరాములు దంపతులు ఇటీవల జిల్లా ఎస్పీని ఆశ్రయించారు. తమకు న్యాయం చేయండి మహాప్రభో అంటూ వేడుకున్నారు. నాయి స్థానంలో కేసు నడుస్తున్న తమపై దౌర్జన్యం చేసి తమ భూమిని లాక్కుంటున్న అధికార పార్టీ నాయకులతో చేతులు కలిపిన రూరల్ పోలీస్ స్టేషన్ ఉన్నతాధికారి తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడనీ కన్నీటి పర్యంతమయ్యారు.

**బాధితులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.**

ఉప్పర నారాయణమ్మ ఉప్పర శ్రీరాములు దంపతులకు గొల్లపల్లి గ్రామ పొలం పరిధిలో సర్వే నంబర్ 46-1 ఏసి లో 2.07 సెంట్ల భూమి ఉంది. ఈ భూమిపై కన్నేసిన ఉప్పర ఆదినారాయణ కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధి భర్త లోకనాథ్ రెడ్డి ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి లతో కలిసి తమ భూమిని కబ్జా చేసేందుకు కుట్రపన్నారు. ఈ విషయంపై గతంలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేశామని ఆనాడు సిఐ గా వ్యవహరించిన విజయభాస్కర్ గౌడ్ తహసిల్దార్ కు సదరు భూమికి సంబంధించి సర్వే చేయమని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో సదరు అధికారులు మారిపోవడంతో తిరిగి గత కొన్ని రోజులుగా భూమి తమదేనంటూ తమపై దౌర్జన్యానికి దిగారని వాపోయారు. ఈ అంశానికి సంబంధించి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన అధికార పక్షానికి తొత్తుగా వ్యవహరిస్తున్న ఆ అధికారితో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ జిల్లా ఎస్పీ ఎదుట గోడు వెళ్ళబోసుకున్నారు. రూరల్ పోలీస్ స్టేషన్ లో ఆ అధికారి కళ్ళు ఎదుట నానా దుర్భాషలాడుతూ మీ అంతు చూస్తామంటూ దౌర్జన్యానికి దిగారని అయినప్పటికీ పోలీసు అధికారి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వారు జిల్లా ఎస్పీ ఎదుట వాపోయారు. తమకు న్యాయం చేయాలంటూ వేడుకున్నారు. న్యాయం జరగని పక్షంలో తమకు ఏమి జరిగినా అందుకు పోలీస్ పోలీస్ శాఖే బాధ్యత వహించాలని నిస్సేష్యులై కన్నీటి పర్యంతమవుతున్నారు.

## గడప గడపలోను చేదు అనుభవం

- జనాల్ని ఆకర్షించలేని ఓపిక లేని ప్రచారం
- మరింత బలపడుతున్న బాలయ్య
- సంక్షేమాన్ని జనంలోకి తీసుకెళ్లడంలో వైసిపి అభ్యర్థి ఫెయిల్యూర్
- హ్యాట్రిక్ ఖాయమంటూ హిందూపురంలో ఎటు చూసినా చర్చ




# దీపిక పని ఐపోయె!!

**అమరావతి, మేజర్ న్యూస్** సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం టిడిపి కంచుకోట. ఇక్కడ ఇతర పార్టీల నుండి ఏ ఒక్కరు నిలబడిన ఓటమి చెందుతున్నారు. అయితే 2019లో విస్తారంగా వీచిన ఫ్యాన్ సునామి అత్యధిక స్థానాల్లో గెలుపుతో చరిత్ర సృష్టించింది. ఒకానొక తరుణంలో హిందూపురం స్థానానికి కూడా గట్టి ఫైట్ ఇచ్చింది. వైయస్ జగన్ తనదైన రీతిలో ముఖ్యమంత్రిగా బటన్ నొక్కుతూ ఎందరికో ఎంతో సంక్షేమం అందించారు. ఈ తరుణంలోనే హిందూపురం నియోజవర్గంలో కూడా ఎందరో వైసీపీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుకున్నారు. అయితే వైసిపి ప్రభుత్వం ఈ స్థానంలో ప్రజలను ఆకర్షించే సరైన ఎమ్మెల్యే అభ్యర్థిని ఎంపిక చేయని కారణంగా ఈసారి కూడా ఓటమి తప్పదా, నందమూరి బాలయ్య హ్యాట్రిక్ ఖాయమంటూ నియోజకవర్గంలో ఎటు చూసినా చర్చ నడుస్తోం ది. గడప గడపలోను దీపికకు చేదు అనుభవం అసలే ఆమెకు ఓపిక తక్కువ, జగన్ బటన్ నొక్కుతున్నాడు నన్ను గెలిపించుకోండి అన్న మాట తప్ప గడప గడపకు తిరిగి ఓటును అభ్యర్థించిన పాపాన పోలేదు. ఒకవేళ అరాకొర ప్రచారం చేసినా ఆమెకు గడప గడపలోను చేదు అనుభవం ఎదురవుతుంది. కొన్ని చోట్ల అయితే జనం ఏకంగా ఆమె మొహం ముందే నీకు ఓటు వేయమ్. ఓటును అడిగే పద్ధతి కూడా నీకు తెలియదా? అంటూ నిర్మోహమాటంగా ఆమె జనం పై ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యాన్ని ఎండగడుతున్నారు. ఇదే పంథాలో ఓపిక లేని దీపిక గడపగడప ప్రచారం మానేసి జగన్ బటన్ నొక్కుతున్నాడు నాకు ఓటు వేయండి అని అడిగితే మాత్రం బాలయ్యకు హ్యాట్రిక్ ఖాయమంటూ అది కూడా బంపర్ మెజారిటీతో గెలిచే అవకాశాలు కూడా లేకపోలేదని హిందూపురం నియోజకవర్గంలో ఎటు చూసినా పెద్ద చర్చ నడుస్తోం ది. అదే జరిగితే ఎన్నికల ఫలితాల తర్వాత దీపిక స్థానాన్ని వేరే వ్యక్తితో భర్తీ చేసే అవకాశం పుష్కలంగా ఉందని ఆ నియోజకవర్గంలోని వైసీపీలో పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని

# ఆదరించండి

### రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనార్టీ విభాగం హీరాపురం ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ బాషా పిలుపు

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తును ఆదరించండి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం నాయకులు, హీరాపురం ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ బాషా పిలుపునిచ్చారు. తాడిపత్రి పట్టణంలోని మూడవ వార్డులో ఉన్న నసిరుద్దీన్ వీధి, పాలస్టోర్ వీధి, నాగుల కట్ట గాజులపాలెం ఏరియాలలో ఆదివారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీ అభ్యర్థి మాల గుండ్ల శంకర్ నారాయణ కు ఎన్నికల గుర్తు ఫ్యాన్ కు ఓటు వేసి ఆదరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నారని, కుటుంబ సంక్షేమానికి ప్రజా సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా వారి కుటుంబాలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరుస్తు న్నారని వారికి వివరించారు. ప్రజలలో ఈ ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని గతంలో ఆదరించిన విధంగా మరోసారి ప్రజలు ఈ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా వారితో ఆత్మీయంగా మాట్లాడి వారి ఆరోగ్య కుటుంబ పరిస్థితులపై ఆరా తీశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆదరించాలని రానున్న ఎన్నికలలో పార్టీని ఆదరించి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. వేద కుటుంబాలకు మంచి చేసే గొప్ప మనసున్న వ్యక్తి వైఎస్ జగన్మో హన్ రెడ్డి అని మళ్లీ అధికారంలో వస్తే పేదల కు మరింత లబ్ధి చేకూరుస్తారని వారికి తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేని విధం గా ఈ ప్రభుత్వం ప్రజలకు పూర్తి అండగా నిలుస్తోందన్నారు. విద్యా దీవెన విద్యా కాను క అమ్మ ఒడి, చేయూత చేదోడు, వసతి దీవెన, మహిళా సంఘాలకు 0 వడ్డీ పథకం వంటి అనేక పథకాల ద్వారా పేదల కు అండగా నిలిచిన ప్రభుత్వం ఇదని తెలిపారు. అధికారంలోకి వస్తే మరిన్ని పథకాలను ప్రజలకు అందించేందుకు సిద్ధంగా ఉన్నామ ని తెలిపారు. రాష్ట్రవ్యాప్తం గా ఈ ప్రభుత్వా నికి ప్రజల అండదండలు పూర్తిస్థాయిలో ఉన్నాయని తెలిపారు. ప్రజల మద్దతుతో మరోసారి అధికారంలోకి వస్తామ ని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కోడలు మౌనా మృత, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు హాజరయ్యారు.

## ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రోడ్ షో ను విజయవంతం చేయండి

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం 3 గంటలకు, ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి రోడ్ షో నిర్వహిస్తు న్నట్లు బుక్కపట్నం మండలం టీడీపీ మండల కన్వీనర్ చింత మల్లి రెడ్డి తెలియజేశారు కావున మండలంలో ఉన్న. తెలుగుదేశం పార్టీ, జనసేన మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టిడిపి కన్వీనర్ చింతామణి రెడ్డి తెలియజేశారు.





## ఎమ్మెల్యే దుద్దుకుంట సమక్షంలో వైసీపీలో చేరిన మాజీ వార్డ్ మెంబర్

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని బి రామాపురం గ్రామాని కి చెందిన మాజీ వార్డు మెంబర్ చిం తలపల్లి గంగప్ప టిడిపిని వీడి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆ ర్సిపిలో చేరారు. ఈ సంద ర్భంగా నే దొన్నికోట, బొగ్గలపల్లి గ్రామాల కు చెందిన నాయకులు బ శెట్టి నాగరాజు, నాగరాజు నాయుడు, కమలాకర్ నాయుడు, బి నారాయణస్వామి, బి.జయ చంద్ర తదితరుల ఆధ్వర్యంలో పార్టీలోకి చేరడం జరిగింది. దీంతో ఆ గ్రామంలో ఎస్సీ కాలనీలో పూర్తిస్థాయిలో తెలుగుదేశం పార్టీ కనుమరుగయింది. వైఎస్ఆర్సిపి విజయం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి వివరిం చారు. అనంతరం పార్టీలో చేరిన వారిని అభినందించి పార్టీ కోసం కష్టపడి పనిచే యాలని ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా బి.రామపు రంలో చింతలపల్లి గంగప్ప కుటుంబానికి ఓ ప్రత్యేకత ఉంది. గంగప్ప తండ్రి నడిపన్న ( కోడిగుడ్డు గంగప్ప ) గా మంచి పేరు పొందిన ఉండేవారు. దీంతో అన్ని గ్రామాలలో నడిపన్న కుటుంబీకులకు అందరితోనూ స్నేహ భావం సంబంధాలు కలిగి ఉన్నారు. ఆయన చేరిక మరింత ఉత్సాహంగా మారిందని నాయకులు పేర్కొన్నారు.

## ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం...

### - టిడిపి అభ్యర్థి పల్లె సింధూర..



పుట్టపర్తి మేజర్ న్యూస్: ప్రజా సంక్షేమమే టిడిపి ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర పేర్కొన్నారు. పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని బొంతలపల్లి పంచా యతీలో అదివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పల్లె సింధూర మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే టిడిపి ధ్యేయం అన్నారు. రాష్ట్రంలో జగన్ సృష్టించిన విధ్వంసాలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని గుర్తుచేశారు. ప్రజల భవిష్యత్ కోసం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరు కుంటున్నారని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అధికా రంలో ఉన్నప్పుడు ప్రజల అభివృద్ధి అసలు పట్టించుకోలేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక కనీసం గ్రామాల్లో ఉన్న ప్రజల వైపు కన్నెత్తి చూడలేని ఎమ్మెల్యే ఎవరైన ఉన్నారంటే దుద్దేకుంట శ్రీధర్ రెడ్డి అని గుర్తు చేశారు. ఇలాంటి ఎమ్మెల్యే మళ్ళీ గెలిస్తే ప్రజలకు టోపీ పెట్టడం ఖాయం అన్నారు. పుట్టపర్తి నీ వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి నుంచి కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బోంతల పల్లి పంచాయతీలో సుమా రు 20 కుటుంబాలు టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరారు.

## మెగా ఉచిత వైద్య శిబిరానికి స్పందన



అనంతపురం మేజర్ న్యూస్ : పామిడి పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు 248మంది రోగులకు వైద్య సేవలందించి ఉచితం గా మందులు పంపిణీ చేశారు. వీరిలో 101 మందిని శస్త్ర చికిత్సకు సిఫార్సు చేశా రు. వీరందరికీ ఉచితంగానే శస్త్ర చికిత్స నిర్వహించనున్నట్లు ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పేర్కొన్నారు. ఈ శిబిరంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం డీఎస్పీ బదిలీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఎన్నికల కమిషన్ మరోసారి కొరడా ఝులిపించింది. నగర డీఎస్పీ వీర రాఘవ రెడ్డి ని బదిలీ చేస్తూ ఎన్నికల కమిషన్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన అంశాలకు సంబంధించి ఆయనపై బదలి వేటు వేసింది. అనంతపురం జిల్లాలో దీంతో మొత్తం ముగ్గురు అధికారులను బదిలీ చేసినట్లు వ్యవహారం సాగింది. ఇటీవల జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలను బదిలీ చేయగా మూడో అధికారిగా అనంతపురం నగర డిఎస్పీని బదిలీ చేశారు.

## ఒంటరినైపోయాను..
# ఇక ఎన్నికలకు ఏమనిపోను..!



**మడకశిరలో ఆ రాజుకు ఎదురీత..**

**పదుల సంఖ్యలో కేసులతో కలిసిరాని క్యాడర్**

**ఇంటింటి ప్రచారంలో మూడవ స్థానం...**

**సైకిల్ కొంపముంచుతున్న ఆ రాజు అహంకారం...**

**బాబు సూపర్ సిక్స్ పథకాలు.. సీనియర్ నాయకుడే దిక్కు...**

**అమరావతి మేజర్ న్యూస్** : ఒంటరినైపోయాను... ఇక ఎన్నికలకు ఏమనిపోను.. ఇదేదో పాత సినిమా పాట లైన్ గా అనిపించినప్ప టికీ మడకశిర కూటమి అభ్యర్థి ఎమ్మెస్ రాజుకు అతికినట్టుగా సరిపో తుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఔను.. చిట్టచివరి నిమిషం లో టిడిపి బీఫామ్ అందుకని మడకశిర నియోజకవర్గం లో అడుగు పెట్టిన రాజు కు మాజీ ఎమ్మెల్యే కుమారుడు డాక్టర్ సునీల్ రూపంలో ఆదిలోనే హంసపాదు ఎదురైంది. వాస్తవానికి.. మడకశిర కూటమి టికెట్ డాక్టర్ సునీల్ కు ఖరారు చేస్తూ టిడిపి అధిష్టానం ప్రకటన చేసింది. డాక్టర్ సునీల్ టిడిపి క్యాడర్ను సమన్వయం చేసుకొని ప్రచార పర్వాన్ని హోరెత్తించారు. పైరవీల లో అందెవేసిన చేయిగా పేరు ఉన్న రాజు చివరి నిమిషంలో బీఫామ్ తెచ్చుకున్న ప్పటికీ టిడిపి కేడర్ మాత్రం రాజు వెనక నడిచేందుకు సుముఖత చూపడం లేదు. అందర్నీ కలుపుకొని వెళ్లాల్సిన ఆయన తన సహజ దురహంకారాన్ని ప్రదర్శించడంతో మెజార్టీ కార్యకర్తలు దూరమవు తూ వస్తున్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు.. మడకశిర నియోజకవర్గం సీనియర్ నాయకులు తిప్పే స్వామి యే తనను గెలిపిస్తారని ఊహల లోకంలో విహరిస్తున్న రాజుకు తత్వం బోధపడేలోపే సైకిల్ పంచరయ్యే ప్రమాదం లేకపోలేదన్నది టిడిపి అభిమానుల ఆందోళన.

**పదుల సంఖ్యలో కేసులతో నిలువెత్తు నేరచరిత్ర**

వెనక ముందు చూడకుండా కింద మీద పడి తన వాక్చాతుర్యం తో ఎన్నో పార్టీల నాయకులను మెప్పించి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీలో క్యాడర్ను మెయిం టెన్ చేశాడు. అది కూడా దిగువ స్థాయి నుండి ఆర్థికంగా ఎలాంటి సపోర్ట్ లేని సమయంలో ఓ చెప్పుల దుకాణంలో పని చేశాడు అంటే మీరు నమ్ముతారా? అక్కడినుండి తన ఎదుగుదల ప్రస్తావనలో నార్పల్లో ఓ కేసు (నకిలీ పాస్ పుస్తకాలు మార్పిడి), కళ్యాణదుర్గం లో తహసీల్దా రు ను భయపెట్టి ఓ కేసు జైలు జీవితం కూడా. ఇలా ఆ కులాన్ని అడ్డంపెట్టి పలుచోట్ల ప్రభుత్వ స్థలాల్లో రాజ్యాంగ నిర్మాతను ముందు పెట్టి వంకలను వాగులను మాయం చేశాడు. ఒక కోటరీని మెయింటైన్ చేశాడు అప్పట్లోనే. వారి ద్వారా ఎలా ఎది గాడంటే పలుచోట్ల ఫ్యాక్టరీలలో పర్సంటేజీలు పొందే స్థాయికి ఎదిగిపోయాడు. మొత్తంగా జీవితంలో 52 కేసులతో జీవితాన్నే సవాల్ గా తీసుకొని కింద మీద పడుతూనే అహంకార ధోరణితో ఒంటరి రాజయ్యాడు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి.

**కాసిన్ని వివరాల్లోకి వెళ్తే..** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రెండవ ఎస్సీ నియోజకవర్గంలో ఉమ్మడి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎం ఎస్ రాజుకు అవకాశం లభించింది. అయితే ఈయన స్థానిక సమస్యల వలయంలో సతమతమవుతున్నాడనీ మేజర్ న్యూస్ కు సమాచారం. అత్యధిక కేసులలో ఆయన ముద్దాయిగా ఉండడం దీంతో ఆయనను చివరి నిమిషంలో అభ్యర్థిగా ప్రకటించడంతో ఒక్కసారిగా పార్టీ శ్రేణులు కంగుతిన్నా యి. తిప్పే స్వామి మినహా ఆయన వెంట నడచే నాయకులు కరవయ్యారన్న పరిస్థితులు అక్కడ స్పష్టంగా గోచరిస్తున్నాయి. వ్యవహార శైలి కర్కషత్వం ఎదుగుదలప్పుడు మెత్తగా ఉన్న ఎమ్మెస్ రాజు పార్టీలో క్యాడర్ పెరిగే కొద్దీ వ్యవహార శైలి కర్కషత్వంగా మారిందని ఆయన చుట్టూ ఉన్నవారే బాహాటంగా అంటున్నా రు. అహంకార ధోరణితో వ్యవహరించే తీరుతో పార్టీ శ్రేణులు ఎవరు ఆయన వెంట నడిచేందుకు సుముఖత చూపడం లేదనీ, దీని పర్యవస్థాన మే, వైసిపి అభ్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి మొదటి రెండు వరుసల్లోకి దూసుకుని వచ్చారని ప్రస్తుతం టిడిపి అభ్యర్థి పరిస్థితి మూడో స్థానానికి చేరుతుందని సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఈరలకప్ప ఇప్పటికే పూర్తిస్థాయిలో తన ప్రచారాన్ని ముగింపు చేసే దశలో ఉండగా ఎమ్మెస్ రాజు ఇంకా ప్రచారంలో కనీసం అడుగు కూడా పెట్టని విధంగా మారిపోయాడు. పార్టీ క్యాడర్ ఎవ్వరు ఆయన వెంట నడిచేందుకు ఇష్టపడడం లేదనీ తెలుస్తుంది. చివరి నిమిషంలో చంద్రబాబు మోసం చేసిన నేపథ్యంలో కేవలం పైపై మాటల కోసమే మద్దతు తెలుపుతు న్నారు. డాక్టర్ సునీల్ చెప్పిన వారి కేడర్ కనీసం ప్రచార కార్యక్రమాల లో పాల్గొన్న పరిస్థితులు కనిపించడం లేదు. అటు ప్రజలకు చేరువకాలేక, క్యాడర్ కు చేరువ కాలేక కేవలం ఒక పాత సీనియర్ నాయకుడిని పట్టుకుని ఆయనే తనను గెలిపించాలి అన్నట్లుగా సూపర్ సిక్స్ ఆశలతో ఒంటరి రాజు ఊహల పల్లకిలో తేలిపోతున్నాడని తెలుస్తుంది. ఏది ఏమైనా ఎమ్మెల్యే అభ్యర్థుల్లో అత్యధిక కేసులు ఉన్నా ఈ టిడిపి అభ్యర్థి ఏ విధంగా ఈ ఎన్నికల నుండి బయటపడతాడు. ఇతని కన్నా ప్రచారంలో ముందు వరుసలో ఉన్న ఆ ఇద్దరినీ దాటుకొని ఏ విధంగా విజయం సాధిస్తాడో వేచిచూడాల్సి ఉంది.

## అభివృద్ధి కోసం టిడిపికి పట్టంకట్టండి..

తనకల్లు, మేజర్ న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి కోసం ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తు కు ఓటు వేసి టిడిపికి పట్టం కట్టాలని ఓటర్ల ను కోరారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేర కు ఆదివారం మండల కేంద్రంలోనీ పురవీ ధులలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలతో ప్రతి ఇంటికి తిరు గుతూ.. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ కు మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుకు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్లు శంకర్ నాయుడు, రాజారెడ్డి, సీనియర్ నాయకుడు ఈశ్వర్ రెడ్డి, మండల మహిళా నాయకు రాలు తోట సరోజమ్మ, సోంపాలెం నాగభూ షణం, విదురు శేఖర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్య దర్శి నాగేంద్రప్రసాద్, తెలుగు యువత అధ్య క్షుడు ప్రవీణ్ కుమార్ మైనార్టీ నాయకులు, మహబూబ్ బాషా, ప్రతాప్ రెడ్డి, బుగిడే చంద్ర, శ్రీరామ్ నాయక్ ఉత్తన్న నాయక్, బాలప్ప, వార్డు నెంబర్



దామోదర, పెద్ద కుళ్లాయప్ప, చిన్న కుళ్లాయప్ప, యువ నాయకులు ప్రసాద్, తోట కిషోర్, కర్రే సత్యం, నాగేష్ బాబు, మాజీ ఎంపిటిసి రెడ్డప్ప రెడ్డి, దస్తగిరి, లాలు సాబ్, పకీర్ సాబ్, కూల్ డ్రింక్ షాప్ షఫీ, శ్రీనివాస్, డే గాని వారి పల్లి శంకర్ నాయుడు, ముర ళి,ఎస్సీ సెల్ చిన్నప్ప కోటూరు నారాయణ స్వామి, శీనప్ప, శ్రీ రాములు, వేమ నారాయణ, వెంకటేష్, శ్రీనివాసులు, పులి మహేష్, సురేష్, నరేష్, మహిళలు గౌతమి, శ్రీదేవి, దీప, చంద్ర ప్ప, భాష, జహీర్, షామీర్, రాజు నాయక్, రవి నాయక్, వేణుగోపాల్ రెడ్డి, వేణుగోపాల్ నాయు డు, రామచంద్ర తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# జగన్ డ్రామాలను ప్రజలు నమ్మరు

**-బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే టిడిపి ధ్యేయం**
**-నీతికి అవినీతికి జరిగే ఎన్నికలు ఇవి**
**-రాయదుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఆదివారం సీత రామ కళ్యాణ మండపంలో కొర్ని శాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంకు రాయదుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు కోడి కత్తి డ్రామా నేడు గులకరాయి డ్రామాలను ఆడుతున్నారని వీటిని రాష్ట్ర ప్రజలు నమ్మరని అన్నారు. నిత్యవసరాల ధరలు ఆకాశాన్ని అంటడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ప్రజల సమస్యలను దగ్గరి నుంచి చూసి 6 గ్యారంటీలు సూపర్ సిక్స్ రూపొందించినట్టు చెప్పారు ఐదేళ్లలో తన 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తారని అన్నారు మద్యపాన నిషేధం అమలు చేస్తానని మద్యపానాన్ని సొంతంగా నడుపుతున్నారని లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలను పూర్తి చేయడంలో వైసిపి ప్రభుత్వం విఫలం చెందిందని ప్రతి ఇంటికి త్రాగునీరు మౌలిక సదుపాయాలు కల్పించాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకు రావలసిన అవసరం మనందరిపైన ఉందన్నారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు 50 ఏళు దాటితే 4 వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని అలాగే దివ్యాంగుల పెన్షన్ 6000కు పెంచుతున్నామని నూరు శాతం అంగవైకల్యం ఉంటే 15,000 రూపాయలు అందజేయడం జరుగుతుందని ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నారు ప్రతి పేద కుటుంబాన్ని సంపన్నులుగా మార్చేందుకు తమ తెలుగుదేశం ప్రభుత్వంలో కృషి చేస్తామని చెప్పారు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు ఎక్కడా కూడా నీటి ఎద్దడి లేకుండా ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు చిన్న మధ్య తరహా పరిశ్రమలకు 10 లక్షల రూపాయలు సబ్సిడీతో కూడిన రుణం అందిస్తామని చెప్పారు అందుకోసం రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి కాలువ శ్రీనివాసులను ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ ను మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధికమైన మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుర్ని శాలియల నాయకులు సోదరులు బంధువులు కంబళి రాజశేఖర్, పత్రాలు నాగరాజు, టెన్నల హనుమంతు, తట్టే పురుషోత్తం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడును కలిసిన గోనుగుంట్ల భూషణ్



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ కు మద్దతుగా బహిరంగ సభకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పం చుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా నిన్న పంచాయతీ రాజ్ ఛాంబర్ వ్యవస్థాపకుడు జాతీయ అధ్యక్షుడు ఎలమంచి బాబు రాజేంద్రప్రసాద్ అనంతపురం వచ్చిన సందర్భంగా అర్బన్ నియోజకవర్గంలో పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు సర్పంచ్ సంఘం ఆధ్వర్యంలో అనంతపురం అర్బన్ నందు అసెంబ్లీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్‌కి మరియు పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణకి మద్దతుగా సైకిల్ గుర్తుకు ఓటు వేయమని ఇంటింటికి వెళ్లి అభ్యర్థించామని ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి తెలియజేయడమైనదని గోనుగుంట్ల భూషణ్ తెలియజేశారు.

## యర్రయపల్లి చెక్ పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేతృత్వంలో మండల పరిధిలోని యర్రయపల్లి వద్ద ఉన్న సత్యసాయి బోర్డర్ చెక్ పోస్టు వద్ద బత్తలపల్లి ఎస్సై శ్రీనివాసులు తమ సిబ్బందితో కలిసి ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల దృష్ట్యా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టే బుల్ ఓబులేసు, పెద్దారెడ్డి, జనార్దన్, అంజిలు పాల్గొన్నారు.

## కుటాగుళ్లలో బి.ఎస్ మక్బూల్ ప్రచారం



**కదిరి, మేజర్ న్యూస్ :** మున్సి పల్ పరిధిలోని కుటాగుల్ల లో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూ ల్ కు ఆ గ్రామ అభిమానులు బ్రహ్మరథం పట్టారు. ఆదివారం పార్టీ యువ నాయకుడు ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించిన ఎన్నికల ప్రచా రంలో ఆయనతో పాటు హిందూపురం పార్లమెంటు అభ్యర్థి బోయ శాంతమ్మ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కుటాగుల అభిమానులు ఎమ్మె ల్యే అభ్యర్థితో పాటు ముఖ్య నాయకులు అందరిని భుజాన మోసి మా నాయకుడి అడుగు కూడా నేలను తాకనివ్వమంటూ అభిమానం చాటు కున్నారు. ఈ ఎన్నికల ప్రచారానికి గ్రామ స్తులంతా తరలివచ్చి స్వాగతం పలికారు. కుల మతాలకతీతంగా సామాజిక సాధి కారతను కోరుకునే జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఓటర్లకు తెలియజే శారు. మోసకారి మాట లు చెప్పే చంద్రబాబు సహా వారి కూటమి సభ్యుల మాటలు నమ్మి ఎవరు మోస పోవద్దని ఓటర్లకు జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, అసెంబ్లీ ఎన్నికలు ఇన్చార్జ్ పూల శ్రీనివా సరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, పట్టణ కౌన్సిలర్లు మహమ్మద్, ఆవుల స్వామి, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగు తమ్ముళ్ల
# ప్రచార జోరు

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల%శీ% తుమ్మలకుంట, వడ్డిపల్లి, కాపు చెన్నంపల్లి గ్రామాలలో మండే ఎండ ను సైతం లెక్కచేయకుండా ఉపందుకున్న ప్రచార జోరు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అశ్వతప్ప, క్లస్టర్ నందీష్ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉమ్మడి మేనిఫెస్టో ఏవైతే హామీలు ఉన్నాయో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తామని, రైతులకు ఏటా 20వేల రూపాయలు ఆర్థిక సాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు 3000 నిరుద్యోగ భృతి, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు, ప్రతి మహిళకి నెలకు రూ.1500లు అని తెలిపారు. నందమూరి బాలకృష్ణ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇంటింటా తిరిగి బ్యాలెట్ నమూనా కరపత్రాలు పంచుతూ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరుతాయని, ప్రజలను పలకరిస్తూ సైకిల్ గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థిస్తూ నాయకులు కార్యకర్తలు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో



నాగరాజు యాదవ్, లక్ష్మీనారాయణయాదవ్, మాజీ ఎంపీపీ గౌరీ శంకర్, బైరవరెడ్డి, నాగరాజు స్వామి, విశ్వనాథ రెడ్డి, చంద్రారెడ్డి, రాజశేఖర్, గంగాధర, తెలుగు యువత ఏ శ్రీనివాసులు, ఐ టి డి పి నాగరాజు, తెలుగు యువత నాగేంద్ర, మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ శివ, ఆంజనేయులు, అంజనమ్మ, ఎన్.బి.కె మూర్తి, నరేష్, రామంజి, ఆదినారాయణ ,మారుతి, పరిటాల వెంకటేష్, నాగరాజు, నరసప్ప , మైనార్టీ నాయకులు కలీం, రఫిక్, అల్లాజి, గౌస్ బాష, ఇర్ఫాన్, తెలుగు మహిళలు , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్ ఇన్ చార్జెస్, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, తెలుగు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల్లో
# దోపిడీ పాలనకు అంతం

**- మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకుంటాను**
**- ఎన్నికల ప్రచారంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్**

**కదిరి, మేజర్ న్యూస్:** నాలుగున్నర సంవ త్సరాల పాటు రాష్ట్రం లో అరాచక పాలన కొనసాగించిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన మరో నెల రోజుల్లో అంతమ వుతుందని వచ్చేది ఎన్డిఏ కూటమి పాల నైనని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ అన్నా రు. ఆదివారం పట్టణం లోని వలిసాబ్ రోడ్డు 23,24,25 వార్డులలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కందికుంట రాక సందర్భంగా 24వ వార్డు కౌన్సిలర్ అల్ఫా ముస్తఫా, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కటిక ఖాదర్ భాష , ఇతర నాయ కులు ఘన స్వాగతం పలికారు. వార్డుల పరిధిలో ఇంటింటికి వెళ్లిన కందికుంట వెంకట ప్రసాద్ ఆపేదలతో వెంకట ప్రసాద్ ఆప్యాయ తలతో పలుకరిస్తూ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. 13న జరిగే పోలింగ్ కార్యక్రమంలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కందికుంట వెంకటప్రసాద్ కోరారు. అనంతరం కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కదిరి పట్టణ, నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని..మీకోసం..మీ శ్రేయస్సు కోసం..మీ అభివృద్ధికై కృషి చేస్తానని తెలి పారు. ప్రజలపై అనేక పన్నుల భారాలు మోపిన ముఖ్యమం త్రికి



తగిన బుద్ధి చెప్పాలన్నారు. చెత్త పై సైతం పన్నువేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క జగన్మోహన్ రెడ్డి అంటూ విమర్శిం చారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ హామీలను అధికారంలోకి రాగానే అమలు చేయడం జరుగుతుందని.. ప్రతి పథకం ప్రజా సంక్షేమం దృష్టిలో ఉంచుకొని రూపొందించడం జరి గిందని ప్రజ లందరూ ఆలోచించి ఎన్డీఏ కూటమిని గెలిపిం చాలని అభ్యర్థించారు. కాగా కందికుంట వెంకటప్రసాద్ కు మైనార్టీ సోదరులు వెంట నడుస్తూ మేము ఉన్నాం అంటూ భరోసా కల్పించడం జరిగింది. కార్యక్రమంలో వార్డుల పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎన్నికల ప్రచారంలో
# వాలంటీర్ హల్చల్..



**లేపాక్షి మేజర్ న్యూస్:**-శనివారం ఉదయం హిందూపురంలో జరిగిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో వాలంటీర్ హల్చల్ చేశారు. లేపాక్షి మండల పరిధిలోని నాయన పల్లి పంచాయతీకి చెందిన లోకేష్ ప్రస్తుత ప్రభుత్వంలో వాలంటరీగా విధులు నిర్వహిస్తున్నాడు. హిందూపు రానికి ముఖ్యమంత్రి రావడంతో వైసీపీ కండువాలు ధరించడమే కాకుండా వాహనానికి వైసీపీ పార్టీ జెండాలు పెద్ద ఎత్తున కట్టుకొని రోడ్డుపై రేస్ డ్రైవింగ్ చేస్తూ కేకలు వేయడం గమనించిన ఆ పార్టీ నాయకులే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన ఈ వాలంటీర్‌పై ఎన్నికల అధికారులు ఏ చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..

## కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట సమక్షంలో చేరిక



కదిరి, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపిలో సుదీర్ఘకాలంగా సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న భూషణ సూర్య వైసీపీని వీడి ఆదివారం కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో పార్టీలకు చేరారు. టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని గ్రహించిన భూషణగారి సూర్య తెలుగుదేశం పార్టీలో చేరడంతో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. సూర్య కు కందికుంట వెంకటప్రసాద్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ గెలుపుకు కృషి చేయాలని కందికుంట వెంకట ప్రసాద్ సూచించారు. అనంతరం సూర్య భూషణ్ గారి సూర్య మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకీ పెరిగి పోతున్నదని అభివృద్ధి కుంటుబడిందని, ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపీకి సుదీర్ఘకాలం పనిచేసిన సముచితమైన స్థానం కల్పించలేదని రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోని సాధ్యమని గ్రహించి టిడిపిలోకి చేరానన్నారు. కందికుంట వెంకటప్రసాద్ గెలుపు కోసం సాయశక్తుల కృషి చేస్తానన్నారు. వైసీపీ ప్రభుత్వం అవలం బించిన ప్రజా వ్యతిరేక విధానాలను పూర్తి స్థాయిలో ప్రజలకు వివరించి టిడిపికి ఓటు వేసే విధంగా చొరవ తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గాండ్లపెంట మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపిలో చేరిన బెస్త సంఘం జిల్లా కార్యదర్శి



కదిరి టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కుమ్మరవాడ్లపల్లి పంచా యతీ సున్నపు గుట్ట తాండ వైస్ ఎంపీపీ ఆది నారాయణ, కోఆప్షన్ సభ్యులు అల్లా బకాష్ ఆధ్వ ర్యంలో బెస్త సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల చంద్ర, బద్దే నరసింహులు నాయక్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆది వారం పట్టణంలోని దత్త ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బీసీల ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్ మక్బూల్ వారికి కండువా వేసి పార్టీలకు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు మా వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, అసెంబ్లీ ఎన్నికలు ఇంచార్జ్ పూల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, లీగల్ సెల్ జోనల్ ఇన్చార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, పల్లె మంజునాథ్, జనార్ధన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెంకటేష్ నాయక్, కొర్ర వెంకటేష్ నాయక్, భాస్కర్ నాయక్, ఒక్కల నవాజ్, బాబ్జా న్, సల్లా నాగేంద్ర, నవీన్ నాయక్, బుజ్జి, నరసింహులు, బాబా వాలి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి మరో బిగ్ షాక్..

**– నల్లచెరువు మండల వైస్ ఎంపీపీ, వైసీపీ నాయ కులు భారీగా టిడిపిలో చేరిక**
**– ఆహ్వానించిన కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్**

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి నియోజకవర్గ పరిధిలోని నల్లచెరువు మండల వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. నల్లచెరువు మండల వైస్ ఎంపీపీ నారా యణస్వామి తో పాటు పంతుల చెరువు మాజీ సర్పంచ్ కిష్టప్ప, వైసిపి నాయకులు భారీగా టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. నల్లచెరువు మండలం లోని తెల్లగుట్లపల్లి, పంతులచెరువు, ఇందుకూరుపల్లి, గ్రామాలకు చెందిన 80 వైసీపీ కుటుంబాలు ఆదివారం టిడిపిలోకి చేరారు. పార్టీలో చేరిన వారందరికీ కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్య ర్థి కందికుంట వెంకట ప్రసాద్ పార్టీ కండు వాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలం లో వైసీపీ పాలనలో సొంత పార్టీ నాయ కులతోపాటు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారని తెలిపారు. చంద్రబాబుతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుం దని గ్రహించి టిడిపి లోకి చేరుతున్నారని వారందరికీ మన స్ఫూర్తిగా ధన్యవా దాలు తెలిపారు. గెలుపు కోసం పాటు పడాలని అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసిపి కోసం ఎంతో శ్రమించామని మా శ్రమను పార్టీ గుర్తించ కపోవడంతో టిడిపి లోకి చేరామన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభు త్వం వలన ప్రజలకు ఒరిగింది శూన్యం మ్యాన్నారు. రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవు తుందని ఈ సందర్భం గా వారు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, నల్లచెరువు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## బత్తల ఫ్యామిలీ ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సదస్సు

**– 15 ఏళ్లుగా కదిరి నియోజకవర్గం లో బీసీల అభ్యున్నతికి పాటుపడుతున్న బత్తల కుటుంబం**
**– బీసీలు అంటే వెనుక బడిన వారు కాదు వెన్నెముక లాంటివారు – రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, వైసిపి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్**





కదిరి, మేజర్ న్యూస్ : కదిరి నియోజకవర్గంలోని బీసీల అభివృద్ధి కోసం 2009 నుంచి నేటి వరకు బీసీల సమస్యల పరిష్కారం వారి అభివృద్ధి ధ్యేయంగా 'బత్తల' ఫ్యామిలీ చేస్తున్న కృషి అమోఘంగా ఉంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నియోజక వర్గంలో బీసీల ఆత్మీయ సదస్సును నిర్వహించాలని బీసీ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్, జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ డాక్టర్ బత్తల వెంకటరమణలుకు ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు ఆదివారం కదిరి పట్టణంలోని దత్త ఫంక్షన్ హాల్ నందు బీసీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. డాక్టర్ బత్తల హరిప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, పార్లమెంట్ అభ్యర్థిని శాంతమ్మ, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్, అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా, నియోజకవర్గ ఇన్చార్జ్ పూల శ్రీనివాసులు రెడ్డి, హిందూపురం హిందూపురం పార్లమెంట్ ఇంచార్జ్ వజ్ర భాస్కర్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు హాజర య్యారు. ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ బీసీలు అంటే వెనక బడిన వారు కాదు అని చట్టసభలతో పాటు అన్ని శాఖల్లోనూ వారు వెన్నెముక లాంటి వారని గుర్తించిన మన సీఎం జగనన్న వారికి ఉన్నత పదవులు ఇచ్చి సమాజంలో వారికి సరైన గౌరవం కల్పించారని కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల హరి ప్రసాద్ మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీలకు అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు.

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు ఎంపీ ఎమ్మెల్యేల పదవులతో పాటు నామినేటెడ్ పోస్టులలో అధిక ప్రాధాన్యత ఇచ్చి బీసీలను మరింత గౌరవించినట్లు డాక్టర్ బత్తల హరిప్రసాద్ పేర్కొన్నారు. హిందూపురం ఎంపీగా శాంతమ్మ, కదిరి ఎమ్మెల్యేగా బిఎస్ మక్బుల్ అహ్మద్ మనమంతా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ బత్తల హరిప్రసాద్, డాక్టర్ బత్తల వెంకట రమణలు ముఖ్య అతిథులను పూలమాలలు వేసి, దుశ్శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జోనల్ ఇన్చార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, నియోజకవర్గ బీసీ నాయ కులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మీకోసం పనిచేస్తా.. అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**– టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని పల్లె సింధూర రెడ్డి**

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తనపై నమ్మకం ఉంచి తనను పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేశారని.. నియోజవర్గ ప్రజలంతా తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థిని పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలం లోని సున్నంపల్లి పంచాయతీలో ఎమ్మెల్యే అభ్యర్థిని పల్లె సింధూర రెడ్డి పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం నిర్వ హించారు. ఇంటింటికి వెళ్లి 13 న జరిగే పోలింగ్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పంచాయతీ ప్రజలను కోరారు. సందర్భంగా అని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు



మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను పల్లె సింధూర రెడ్డి ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి నుంచి టీడీపీలోకి వలసలు..



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల కేంద్రములో మరసనపల్లి పంచాయతీలోని కందురీపర్థి గ్రామంలో వైఎస్ ఆర్సీపీకి చెందిన నాయకులు నర్సిరెడ్డి, సూర్యనారా యణ, రమేష్, బాలాజీ, శ్రీనివాసులు, మౌని ,కుమార్, నరసింహ, శ్రీరామ, వెంకటేష్ తదితరులు తెలుగుదేశం పార్టీ లో చేరారు. నందమూరి బాలకృష్ణ బావమరిది ప్రసాద్, కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకొన్నారు. టిడిపి అభ్యర్థి నందమూరి బాలకృష్ణ ని మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని పురం లో పార్టీ విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ కన్వీనర్ రంగారెడ్డి, లక్ష్మి నారాయణ యాదవ్ ,బాలాజీ, బయపరెడ్డి , అంజి, వేమనరాయణ, లక్ష్మీనారాయణ, నరసింహులు, కిష్ట , తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలు నచ్చి ఆయన నాయకత్వంలో పని చేయలన్న సంకల్పంతో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు రాజేంద్ర యాదవ్ తో పాటు బాబ్జాన్, వీరాం జి, అఖిల్, మురళి వెంకటేశు గంగాధర్, ప్రమోద్, కృష్ణ నాయక్, మహమ్మద్ అలీలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం పట్టణంలోని దత్త ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బీసీల ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్ మక్బూల్ వారికి కండువా వేసి పార్టీలకు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేంద్ర మాట్లాడుతూ..దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలను ఆధునికరించడంతోపాటు విద్యార్థులకు అవస రమయ్యే అన్ని వస తులు కల్పించిన జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పార్టీలో చేరామన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారుచేసి ఇంగ్లీష్ మీడియం చదువులు చదివిస్తున్న సీఎం జగనన్న మరోసారి ముఖ్యమం త్రిగా చేయడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.



# వర్షానికి ప్రాజెక్టు నిండితే.. ఇది నువ్వు తెచ్చినట్టా..

**– పేరూరుకు నీరు తేస్తా.. బంగారు గనులు తెరిపిస్తాం... – భూమి ఇచ్చిన ప్రతి రైతుకు నేటి ధరలతో పరిహారం ఇస్తాం...**

**– రామగిరి నుంచి మెజార్టీని ఇవ్వండి... పరిటాల సునీత – ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత...**

రామగిరి మేజర్ న్యూస్: వర్షానికి పేరూరు ప్రాజెక్టు నిండితే.. ఆ వచ్చిన నీరు కూడా రైతులకు ఇవ్వడం చేతకాని వ్యక్తి. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగిరి, పేరూరు గ్రామాల్లో ఆమె రోడ్ షో, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఉదయం ధర్మవరంలో జరిగిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలో పాల్గొన్న ఆమె సాయంత్రం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కూటమి విడుదల చేసిన మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. అలాగే టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. అలాగే ఈ ఐదేళ్లలో ప్రకాష్ రెడ్డి ఏం చేశారో ఒకసారి ఆలోచించుకోవాలని సూచించారు. తన సొంత మండలం రామగిరి అని.. తాను మంత్రిగా ఉన్నప్పుడు ఇక్కడ ఎన్ని కోట్ల అభివృద్ధి పనులు చేశానో మీ అందిరకీ తెలుసున్నారు. కానీ 2019 ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డి ఇంకా ఏదో చేస్తారని ఆయన్ని గెలిపించారని విమర్శించారు. కానీ ఈ ఐదేళ్లలో రామగిరికి కాని ఈ మండలానికి కాని ఏం చేశారో ఒ?క్కసారి ఆలోచించుకోవాలన్నారు. రామగిరి బంగారు గనులు తెరిపించానని.. ఇక్కడ పనులు కూడా కల్పించానని చెప్పుకుంటున్నారని.. ఇది నిజమా అని



ఆమె ప్రశ్నించారు. ఇంత పచ్చి అబ ద్ధాలు చెప్పే ప్రకాష్ రెడ్డికి మీరే తగిన బుద్ధి చెప్పాల న్నారు. మరోవైపు పేరూరు ప్రాజెక్టుకు కోటి రూపా యలతో నీరు తెస్తానని గొప్పలు చెప్పిన వ్యక్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. తీరా వర్షానికి డ్యాం నిండితే గేట్లు ఎత్తి నీరు రైతుల పొలాలకు విడుదల చేయలేక పోయారన్నారు. ఎగువ ప్రాంతంలో ఇసుక తవ్వకాలు ఇష్టానుసారం చేసిన ఫలితంగా భూగర్భజలాలు కూడా అడుగంటి పోయే పరిస్థితి వచ్చిందన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ గెలిచి ఉంటే.. ఈ ప్రాజెక్టుకు శాశ్వతంగా హంద్రీనీవా నీరు అందేదని.. ఈ ప్రాంతం సస్యశ్యామలం అయ్యేదన్నారు. ఈసారి వచ్చేది తెలుగుదేశం పార్టీనేనని పేరూరు డ్యాంకి నీరు అందించేది మేమేనని ఆమె స్పష్టం చేశారు. రామగిరి మండలంలో వచ్చే మెజార్టీ చూసి ప్రకాష్ రెడ్డి కంగుతినాలన్నారు... ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు మండల కన్వీనర్ సుధాకర్ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు మాజీ ఎంపీపీ పరందామయాదవ్ పేపర్ శ్రీనివాసులు గుర్రం శ్రీనివాసులు తదితర టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా..

**– ప్రచార కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట – భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన టిడిపి శ్రేణులు**

**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** కదిరి ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం కల్పిస్తే ప్రజలకు పూర్తిస్థాయిలో సేవ చేస్తానని కదిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కార్య క్రమంలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మె జార్టీతో గెలిపించాల ని ఓట ర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండ లంలోని ఎలుగూటి వారి పల్లి, వలసవారి పల్లి, జీనులకుంట, పోతువాండ్లపల్లి, నాయని వారి పల్లి, కోటపల్లి, వద్దిరెడ్డిపల్లి గ్రామాలలో ప్రస్తుతము గా ప్రచారం నిర్వహిం చారు. తాగా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ప్రచార కార్యక్రమానికి హాజరు తాగా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ప్రచారానికి వస్తున్న సమయంలో మండలంలోని తెలుగు దేశం పార్టీ, జనసేన నాయకులు, కార్య కర్తలు, అభిమానులు ద్విచక్ర వాహ నాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అలాగే ఎన్డీఏ కూటమి ప్రకటించిన ఉమ్మడి మేనిఫెస్టోను సైతం ప్రజలకు వివరించారు. ఈ నెల 13న జరిగే పోలింగ్లో టిడిపికి ఓట్లు వేయాలని వైసీపీని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. మండల కన్వీనర్ సీఎం కొండయ్య,మాజీ సింగిల్ విండో అధ్య క్షుడు అప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి, జనసేన నాయకురాలు సత్యవతి గాజుల, బీజేపీ వెంకటేష్ నాయక్, మాజీ ఎంపీపీ గంగరాజు, ఎంపీటీసీ జయ రామకృష్ణారెడ్డి,సర్పంచులు చంద్ర, శివప్ప నాయుడు, గజ్జల సిద్ధార్థ రెడ్డి, మాజీ



ఎంపిటిసి వీరమ నాయుడు, మాజీ సర్పంచ్ లు కాకర్ల రవీంద్రారెడ్డి, వెంక టేష్ ,చిరంజీవి, రంగస్వామి రెడ్డి, రంగధా మిరెడ్డి, కటారుపల్లి కేశవరెడ్డి, దాసిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, దొనికొండ ఆనంద్, శేఖర్ , బాబాసాబ్, బూత్ కన్వీనర్ ఆంజనే యులు, బూత్ కన్వీ నర్ నరసిం హులు (చిన్నోడు), కటకం సంజీవరెడ్డి, నాగరాజు, రాము,నరసిం హులు , చిన్న ఓబుల్ రెడ్డి , రాగూరి రమణ, నాగేశ్వర, మధు బోర్ వెల్స్ రవి, ఐ టిడిపి పవన్, అక్రమ్ భాష, బాబ్దిన్, సన, సికిందర్,సెల్ పా యింట్ మధుసూదన్ రెడ్డి, అఫ్జల్, బుస నిగారి సూర్య శేఖర్ రెడ్డి, తెలుగు యువత అంజి నాయక్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి మండలంలో బాలయ్య సతీమణి వసుంధర విస్తృత ప్రచారం

లేపాక్షి మేజర్ న్యూస్: మండలంలోని వివిధ గ్రామాల లో హిందూపురం బిజెపి, జనసేన, టిడిపి ఉమ్మడి కూటమి అసెంబ్లీ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ గెలుపే ధ్యేయంగా ఆయన సతీమణి నందమూరి వసుంధర ఆదివారం మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని తిలక్ నగర్, పి .బసవనపల్లి, గోపిన్దేవరపల్లి , తిరుమల దేవరపల్లి ,నాగే పల్లి, కొత్తపల్లి, విభూదిపల్లి, నాగానపల్లి, బిసల మానేపల్లి గ్రామాల్లో బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర దేవి ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ మహిళలు పెద్ద ఎత్తున ఆమెకు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ బాణాసంచాలు పేల్చి ఆమెపై పూల వర్షం కురిపించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హిందూపురంలో ఎమ్మెల్యే బాలకృష్ణ సొంత నిధులతో



పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దన్నారు. లేపాక్షి మండలంలో చాలా కాలంగా అభివృ ద్ధికి నోచుకోని రహదారులను ఎంపీ నిధుల తో పాటు సొంత నిధులను కూడా వెచ్చించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీకి ఓటు వేసేందుకు మహిళలు చాలా ఉత్సాహం కనపరు స్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి ప్రసాద్, అశ్వర్థ నారాయణ, బాబావలి, రవీంద్ర కుమార్, పులమతి మాజీ ఎంపీటీసీ నరసింహప్ప, మానేపల్లి నాయకులు పాపిరెడ్డి, నారాయణప్ప, రామచంద్ర, విజయ్, కిష్టప్ప, టి గోపాల్, సిరివరం క్రిష్టప్ప, ఆవుల రెడ్డి ,వెంకటప్ప, మంజునాథ్, ఎంపీటీసీ గంగాధర్ ,నాగరాజు, ఆదిమూర్తి, అశ్వర్థ నారాయణ, మాలక్క, టిఎన్ఎస్ఎఫ్ అభి, బిజెపి నాయకులు బాబు ప్రసాద్, నాగభూషణ లతోపాటు పలువురు టిడిపి, జనసేన ,బిజెపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, అమరాపురం

# అమడగూరులో ఊపందుకున్న వైసీపీ ఎన్నికల ప్రచారం

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తోంది. ఆదివా రం మండల కేంద్రం లోని అమడగూరు, ఏ. కొత్తపల్లి, పుట్ల వాండ్ల పల్లి, పేరం వాండ్లపల్లి, దిన్నమీదపల్లి గ్రామా లలో పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సోదరుడు దుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డి (వాసు) ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. దుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డికి మండ లంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయా గ్రామాల ప్రజ లు స్వాగతం పలి కారు. అనంతరం దుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డి ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి జగనన్న చేపట్టిన నవరత్నాలను ప్రజల కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రతి గడపకు, కుల మతాలకు, పార్టీలు కు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రజలకు మళ్లీ సంక్షేమ పథకాలు ఉండాలంటే మళ్లీ జగనన్నను ముఖ్య మంత్రిగా చేసుకోవా లని అలాగే పుట్టపర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించు కోవాలని ఆయన ఓటర్లను అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి పొట్ట పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ గజ్జలప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి శివశం కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయ కులు హరినాథ్ రెడ్డి, సర్పంచ్ షబ్బీర్, ఎంపీటీసీ పెద్దపయ్య, కో ఆప్షన్ మెంబర్ ఖాజాపీరా, టౌన్ కన్వీనర్ సుధాకర్ రాజు, ఉప సర్పంచ్ రామంజి, మాజీ ఉప సర్పంచ్ నవీన్, సచివాలకు కన్వీనర్ దొడ్డప్ప, వార్డు మెంబర్ మూర్తి, బాబ్జాన్, వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రైతులకు సాగునీరు ఇవ్వకుండా మోసగించిన...

## ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### ఉరవకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన నియోజకవర్గ రైతులు, తెదేపా నాయకులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో హంద్రీనీవా ఉప కాలువల ద్వారా కావాలనే రైతులకు సాగునీరు ఇవ్వకుండా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి కాలయాపన చేసి రైతులను నష్టపరిచినందుకు వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని నియోజకవర్గ రైతులు, తెదేపా నాయకులు కోరారు. ఆదివారం నియోజకవర్గ రైతులు ఇంద్రావతి వెంకటేశులు, విజయ భాస్కర్, ఇంద్రావతి ఓబులేసు,తెదేపా నాయకులు రేగాటి నాగరాజు, జంగడి గోవిందు, వరప్రసాద్, రామాంజనేయులు సంబంధిత ఫిర్యాదును స్థానిక అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్లో ఎస్సై రాఘవేంద్రప్ప కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని వజ్రకరూరు, ఉరవకొండ, బెలుగుప్ప మండలాల్లోనే ఇప్పటికే గుర్తించిన లక్ష ఎకరాలకు తమ ప్రభుత్వం ఏర్పడిన మొదటి రెండేళ్లలోనే సాగునీటిని అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వై జగన్మోహన్ రెడ్డి 2017 ఫిబ్రవరిలో ప్రతిపక్ష నేత హెూదాలో ధర్నా చేసి రైతులకు హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. అదే అంశాన్ని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ప్రచారం చేసుకుని రైతులకు ఆశ చూపినట్లు తెలిపారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ ఏర్పడి ఐదేళ్లు గడిచిన హంద్రీనీవా ఉప కాలువల ద్వారా సాగునీటి ఇవ్వలేదని, దీంతో ఐదేళ్లలో ఒక్క ఎకరాన్ని కూడా కృష్ణా జలాలతో తడిపింది లేదని పేర్కొన్నారు. నియోజకవర్గ రైతులు పెద్ద ఎత్తున నష్టపోయినట్లు చెప్పారు. అదేవిధంగా ప్రధాన కాలువను వెడల్పు చేసి ఎక్కువగా కృష్ణా జలాలను జిల్లాకు తీసుకువచ్చి రైతులకు ఉపయుక్తంగా మారేలా చేస్తామని చెప్పి ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేసినట్లు చెప్పారు. ఈ రెండు అంశాలతో రైతులను నట్టేట ముంచిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు.

## వైసీపీ నుంచి టీడీపీ లోకి చేరిక



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండలంలోని సంతే కొండాపురం, సూగేపల్లి గ్రామాల్లో వైసీపీ కి చెందిన 10కుటుంబాలు టీడీపీలోకి చేరారు. సూగేపల్లి మాజీ ఫిల్డ్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, సంతే కొండా పురం మాజీ వెలుగు ఆనిమేటర్ మల్లికార్జున, గోవిందుల తో పాటు మరో 7కుటుంబాలు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో టీడీపీ లో చేరారు.

## గోళ్ళ గ్రామం నుంచి భారీగా చేరికలు

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అధ్యక్షతన మండల కన్వీనర్ వెంకటేశులు సమక్షంలో సర్పంచ్ కవిత బొజ్జన్న, గోళ్ళ బాదెన్న కుమారుడు రమేష్, బూత్ కన్వీనర్ వన్నూరు స్వామి ఆధ్వర్యంలో



గోవర్ధన్ రెడ్డి, బొజ్జన్న యాదవ్, రాధాస్వామి యాదవ్, కురుబ రమేష్, కురుబ రామమూర్తి, బోయ శ్రీనివాసులు, వడ్డే ములకన్న, వడ్డే రాజు, బోయ మహేష్, గండి ఆంజనేయులు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. జగన్మోహన్ రెడ్డి పరిపాలన నచ్చక అవినీతి అరాచకాలను సహించలేక పార్టీలో చేరి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని తెలపడం జరిగింది. సురేంద్ర బాబు మీ కుటుంబాలకు అండగా ఉంటామని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా అడుగడుగునా సమస్యలే...

### నాయకులు మారితేనే వీటికి పరిష్కారాలు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** భారత చైతన్య యువజన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌని ప్రతాప్ రెడ్డి రాయదుర్గం మరియు హీరేహాళ్ మండలంలోని పలు గ్రామాలను సందర్శించిన సంబర్భంలో ప్రతి గ్రామంలోను సమస్యలతో ప్రజలు తమ బాధలు చెప్పుకోవడం జరిగింది. ఇంటింటికి కొళాయి అన్న పెద్ద పార్టీల నేతలందరు తమను మోసం చేస్తున్నారని తాము మాత్రం మండుటెండలో త్రాగు నీటి కోసం పరితపించే పరిస్థితుల్లో ఉన్నాము అన్నారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జలజీవన్ మిషన్ పథకాన్ని కూడా ఎవరూ సద్వినియోగం చేసుకోకపోవడం దురదృష్టం అని వారు అన్నారు. చదం గొల్లలదొడ్డి గ్రామ మహిళా రైతు లక్ష్మి మాట్లాడుతూ తమకు సాగు నీరందిస్తే ప్రభుత్వం ఇస్తున్న రైతు భరోసా కూడా అవసరం లేదన్నారు. మురడి గ్రామంలోని హిర్దయ్య దొడ్డిలో రోడ్డు పక్కన మండుటెండలో నీరు పట్టుకుంటున్న మహిళలను కదిలిస్తే వారు పడుతున్న ఆవేదన వింటే ఎవరైనా చలించి పోవాలిసిందే అని గౌని ప్రతాప్ రెడ్డి వివరించారు. కొన్ని సార్లు మధ్య రాత్రికి కూడా నీళ్లు వదులుటారని అది కూడా వారంలో ఒకే ఒక్క రోజు నీటి సరఫరా ఉంటుందని తెలియజేసారు. ఇందువల్ల తామందరు నిద్ర లేని రాత్రులు గడుపుతున్నామని తమ అసంతృప్తి తెలియజేశారు. స్వాతంత్ర భారత దేశ నికి 77సంవత్సరాలైనా నేటికీ మౌలిక సదుపాయాలైన త్రాగు నీరు కు కూడా నోచుకోకపోవడమే తనను ఆశ్చయార్యానికి గురి చేసిందని, చెప్పుకుంటూ పోతే ఇలాంటివి ఇంకెన్నో ఉన్నాయని, ఈ సారి మార్పు కోసం ఓటు వేద్దామని చెరుకు రైతు గుర్తుకు ఓటేసి తనకు బలమివ్వాలని స్థానికుడైన తనను అసెంబ్లీకి పంపితే ప్రతి ఇంటికీ కోలాయితో పాటుగా,త్రాగు నీరు మరియు ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ యువ నాయకులు హనుమంతు యాదవ్, రాజుయాదవ్, అయ్యప్ప రెడ్డి, గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించండి

### విద్యార్థి ఐక్యవేదిక అధ్యక్షులు టీపీ రామన్న

**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థి ఆమిలినేని సురేంద్రబాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విద్యార్థి ఐక్యవేదిక అధ్యక్షులు టీపీ రామన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి అంటే వైసిపి పార్టీ అని దాచుకోవడం దోచుకోవడమేనని అలాగే మన నియోజకవర్గంలో ఉపాధి కోసం వలసలు పక్క రాష్ట్రాలకు పోతున్నారని వలసలను నివారించాలంటే టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థి సురేంద్రబాబును అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలులోకి తీసుకొచ్చారని తెలుగుదేశం పార్టీ గెలిచిన వెంటనే తల్లికి వందనం పేరుతో ఇంట్లో పిల్లలు ఎంతమంది చదివితే ఒక్కరికి 1500 రూపాయలు చొప్పున, యువతకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3 వేల రూపాయలను, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం



వృద్ధులకు నాలుగు వేల రూపాయలను, దివ్యాంగులకు 6 వేల రూపాయలను, 18 సంవత్సరములు నిండిన గృహ మహిళలకు నెలకు 1500 రూపాయలు చొప్పున అలాగే ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు మహిళలకు మూడు సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జగన్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు ప్రజల సొంత ఆస్తుల పట్టా పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో ఎందుకు అని ఆయన ప్రశ్నించారు జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనకు సమయం ఆసన్నమైందని జగన్ రెడ్డి కల్తీ మద్యం తయారుచేసి మద్యం ప్రియుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని అన్నారు సైకో జగన్ ను ఇంటికి సాగనంపే కాలం ఆసన్నమైందని తెలిపారు. అందుకోసం రాబోయే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి బిజెపి జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సురేంద్రబాబును ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# నైతిక విలువలు, మంచి అలవాటు నేర్పించడమే లక్ష్యం

### ముగింపు సమావేశంలో వక్తల పిలుపు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** నైతిక విలువలు మహిళల పట్ల గౌరవం మంచి అలవాట్లు నేర్పడే లక్ష్యంగా విలువల బడుల్లో విద్య కొనసాగుతుందని పలువురు భక్తులు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ప్రముఖ గాయకుడు ఎస్కే లెనిన్ బాబు ఏర్పాటు చేసిన సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మండల వ్యాప్తంగా 21 గ్రామాల్లో విలువల పడి నిర్వహణ జరుగుతుంది. అందులో చదువుతున్న విద్యార్థుల కోసం వేసవి శిక్షణ శిబిరాలను మే 7వ తేదీన నిర్వహిస్తున్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులకు భాషా సామర్థ్యాలను ఆట, పాటలు, చిత్రలేఖనం లాంటి కళలను నేర్పించడం కోసం ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ తలపెట్టిన విలువలబడి వేసవిశిబిరాలలో ప్రత్యేక శిక్షణ అందించే ఉపాధ్యాయుల 5రోజుల ఉపాధ్యాయశిక్షణ కార్యక్రమం జరిగింది. చివరిరోజు ఆదివారం ట్రస్ట్ వ్యవస్థాపకులు లెనిన్ బాబు అధ్యక్షతన ముగింపు కార్యక్రమం జరిగింది, ముఖ్యఅతిథిగా ప్రకృతివనం వ్యవస్థాపకులు, పర్యావరణ ప్రేమికులు ప్రసాద్ హాజరై పర్యావరణ, పరిరక్షణ, వర్షపు నీరు సంరక్షణ, ఆరోగ్యకర ఆహారంపై అవగాహన కల్పించారు. ఎస్కే



చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లెనిన్ బాబు మాట్లాడుతూ మే 7 నుండి ప్రారంభమై 30రోజులపాటు కొనసాగే వేసవిశిబిరాలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే, వారిలోని సృజనాత్మకతను వెలికితీసే అనేక కార్యక్రమాలు రూపొందించుకుని శిక్షణ ఇవ్వబోతున్నామని, ఈ అవకాశాన్ని కుందుర్పి మండలంలోని విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐదు రోజుల పాటు కొనసాగిన ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో శిక్షకులుగా హాజరై అందరిలో స్ఫూర్తి నింపిన ప్రముఖ రచయిత్రి శశికళ,సిఏ ప్రసాద్, ఫయాజ్, ఎంసివి ప్రసాద్, వందేమాతరం రవీంద్ర, అశ్వర్థ నారాయణ, నింగప్ప, రేవణ్ణలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మలయనూరు అశ్వర్థ సహకారంతో వేసవి శిబిరాలలో బోధనకు అవసరమైన బోర్డులు, ఇతర క్రీడాసామాగ్రి, లైబ్రరీపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ముఖ్యులు టి.రాజు, కోఆర్డినేటర్లు, రఘువీరా, శ్రీకాంత్, ధీలిప్, బొమ్మలింగ, లక్ష్మణమూర్తి, విలువలబడి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తాడిపత్రి అభివృద్ధి కోసం ఉమ్మడి అభ్యర్థి జెసి అస్మిత్ రెడ్డి గెలవాలి

### సైకిల్ గుర్తు కె మన ఓటు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి ఎన్డీఏ కూటమి టీడీపీ అభ్యర్థి జె.సిఅస్మిత్ రెడ్డిగెలుపే లక్ష్యంగా జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తాడిపత్రి పట్టణంలోని ఎల్లనూరు రోడ్డు సర్కిల్ ద్వారకా కాంప్లెక్స్ నుండి అంబేద్కర్ సర్కిల్ బస్టాండ్ వరకు బిజెపి జనసేన తెలుగుదేశం నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో తాడిపత్రి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే మన జెసి అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలోనే సాధ్యమవుతుంది అని ప్రజలకు వివరించడం జరిగింది . అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు మరియు తాడిపత్రి మున్సిపాలిటీ పునర్ వైభవం రావాలి అంటే జెసి అస్మిత్ రెడ్డి గెలవాలని కావున అందరూ తప్పక ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు ..బాబు సూపర్ 6 పథకాల గురించి మరియు బీసీలకు 50 ఏళ్లకే పింక్షన్



లాంటి పథకాల గురించి గ్రామ ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించి “సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపిస్తే పథకాల మరియు డెవలేప్ మెంట్ సాధ్యం అని వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జనసేన రాయలసీమ ఎన్నికల కన్వీనర్ ఆటో ప్రసాద్, బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు సాయి ,జనసేన నాయకులు అల్తాఫ్, సాదక్ సుబహాన్, అంజి ,మహేష్, తెలుగుదేశం కార్యకర్తలు బాబా అయూబ్ బీజేపీ,టీడీపీ, జెఎస్.పి పార్టీ, చిరంజీవి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి

# ఓటు హక్కును తిరస్కరించరాదు

**– జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురం, మేజర్ న్యూస్ : ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి ఓటు హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించవద్దని, స్పాట్‌లోనే ఫార్మ్ 12 ను స్వీకరించి అర్హులైన ఉద్యోగులందరికీ ఓటు హక్కును కల్పించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రధాని ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులకు, ఆర్వోలకు ఆదేశాలు జారీచేశారని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న కొందరు ఓటర్లు ఫారం–12ను సకాలంలో సమర్పించలేకపోవడం వల్ల తమ ఓటును వినియోగించుకోలేకపోతున్నారనే విషయం ఎన్నికల కమీషన్ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఏ ఉద్యోగి/ఓటరు ఓటు హక్కును తిరస్కరించరాదని పునరుద్ఘాటించారు.అనివార్య పరిస్థితుల కారణంగా ఎన్నికల విధుల్లో ఉన్న ఓటరు 1 మే 2024లోపు ఫారమ్–12ను సమర్పించలేకపోతే, ఏ ఆర్వో పరిధిలో ఆ ఉద్యోగి ఓటరుగా నమోదు అయ్యారో, ఆ ఆర్వో కు ఫార్మ్ 12 సమర్పించేందుకు మరియు ఆ ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకొనేందుకు అనుమతించాలన్నారు. ఈ నెల 7 మరియు 8 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆ ఫెసిలిటీషియన్ కేంద్రాలు పని చేస్తాయన్నారు. ఉద్యోగులకు మంజూరు చేసిన స్పెషల్ క్యాజువల్ లీవ్ ను సద్వినియోగం చేసుకుంటూ పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్లో ఓటు హక్కు అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత గడువులోగా ఎన్నికల విధుల్లో ఉన్న అర్హులైన ఓటర్లందరి ఓటు హక్కును తప్పకుండా సద్వినియోగం చేసుకునేలా ఆర్వోలు అందరూ సహకరించాలన్నారు. ఓటర్ల వివరాలు, అపాయింట్‌మెంట్ ఆర్డర్ యొక్క నిర్ణీత ధృవీకరణ తర్వాత మరియు పోస్టల్ బ్యాలెట్ ఇప్పటికే జారీ చేయబడలేదని నిర్ధారించుకున్న తదుపరి ఓటు హక్కును వినియోగించుకోవడానికి అనుమతించాలని ఆర్వోలకు సూచించారు. %జుజ×% మార్గదర్శకాల అమల్లో ఏమైనా తేడా వస్తే అందుకు సంబంధిత ఆర్వోలు బాధ్యత వహించాల్సి ఉంటుందని, అటువంటి అధికారులపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాని ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులకు, ఆర్వోలకు ఆదేశాలు జారీచేశారని తెలిపారు.

## దేశంలోనే మంచి మనసున్న గొప్ప ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

**– మళ్లీ ఆదరించి సీఎం చేసుకుందాం..**

**– ప్రజలకు పిలుపు ఇచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్**

తనకల్లు ,మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలోనే మంచి మనసు పేదల అభి వృద్ధి కోసం ఆలోచించే గొప్ప ముఖ్యమంత్రి అని ,ఆయనను మళ్ళీ ఆదరించి సీఎంగా చేసుకుందా మని వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ పిలుపు నిచ్చారు. అలాగే ఎంపీ అభ్యర్థి శాంతమ్మను, ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూ ల్ అహ్మద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిం చుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని మల్లిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీ యర్ర గుంటపల్లి నుండి కొర్తికోట గ్రామపంచా యతీ వరకు రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. వారికి అడుగడు గునా మహిళల ఆదరణ చూపారు. ఈ సందర్భంగా వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాల నలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టు కుంటూ అమ్మ ఒడి, ఆసరా, చేయూత, విద్యా దీవెన, లాంటి 33 పథకాలతో దాదా పుగా మూడు లక్షల కోట్ల పేద ప్రజలకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమ పథకాలు రూపంలో అందించారన్నారు. బూటక హామీలతో ముందుకు వస్తున్న కూటమికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి శాంతమ్మ మాట్లాడుతూ జగనన్న చెప్పారంటే చేస్తారంతే అనే కొండంత నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. సంక్షేమంతోనే రాష్ట్రంలోని మహిళల్లో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయన్నారు. మీరు జగనన్న కోసం ఈ నెల 13వ తేదీన ఎంపీ అభ్యర్థి శాంతమ్మకు ఒక ఓటు ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహమ్మద్‌కు ఒక ఓటు రెండుసార్లు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి జగనన్న రుణం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, ఎస్ఎండి ఇస్మాయిల్, సాదత్ అలీ ఖాన్, లాయర్ సైఫుల్లా, మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు కొక్కంటి శ్రీనివాసులు నాయు డు, బైకు భాస్కర్ రెడ్డి, అశోక్ రెడ్డి, భక్తవ త్సలరెడ్డి, సంజీవరెడ్డి, గణేష్ రెడ్డి, పోలం సిద్దారెడ్డి, బాబా ఫక్రుద్దీన్, మోహన్ రెడ్డి, బీరప్ప, వెంక టరమణ, ముస్తఫా, రహమతుల్లా, రెడ్డి పీరా, జంగం రెడ్డి, శ్రీకంఠ రెడ్డి, రాందే శాయి, తాబ్రోజ్, కలాం,నిజాం, శంకర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, ఎంపీటీసీ ఆదినా రాయణ, వైఎస్ఆర్సిపి యువ నాయకులు ప్రసాద్ నాయుడు, గంగప్ప నాయుడు, నాగముని, ఎస్సీ సెల్ శ్రీనివాసులు, తిమ్మ య్య, డీలర్ నరసిం హులు, వైఎస్సార్సీపీ నాయకులు కార్య కర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు వేసేలా చర్యలు

**– మూడు రోజులు అవకాశం – జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు**



పుట్టపర్తి మేజర్ న్యూస్: ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకొనేందుకు ఈ నెల 7న ఓపిఓ లకు, ఎనిమిదవ తేదీ అత్యవసర సర్వీసులకు అవకాశాన్ని ఇస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతీ ఉద్యోగికీ పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పోస్టల్ ఓటర్ల జాబితాలో పేర్లు లేనివారు, ఓటు కోసం ధరఖాస్తు చేసుకోని వారు సైతం తమ ఎన్నికల డ్యూటీ ఆర్డర్, గుర్తింపు కార్డును సంబంధిత ఫెసిలిటేషన్ సెంటర్‌కు తీసుకువెళ్లి, ఓటు పొందవచ్చునని సూచించారు. జిల్లాలో అత్యవసర సేవలకు సంబంధించి 1301మంది పోలీసు సిబ్బంది కోసం ఈ నెల 7,8, 9తేదీలలో ఓటు వేయడానికి అవకాశం ఇస్తామని తెలిపారు. 12 డి ద్వారా పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పోలీస్, హెూమ్ గార్డ్ లకు పుట్టపర్తి ఎస్పీ కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ను మూడు రోజులు అనగా 7 నుండి 9 వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడు నన్నారు. ఇతర శాఖలకు సంబంధిం చిన ఎసెన్షియ ల్ సర్వీసెస్ 571 మందికి పుట్టపర్తి గణేష్ సర్కిల్ దగ్గర గల సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహము నందు ఒక్కరోజు మాత్రమే 8 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎన్నికల ప్రక్రియను ఉన్నతమైన బాధ్యతగా భావించాలి

**– పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించి భావితరాలకు మంచి సమాజాన్ని అందించాలి**

**– లా అండ్ ఆర్డర్‌ను అనుక్షణం పర్యవేక్షణ చేయాలి – సాధారణ ఎన్నికలు – 2024 ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా (రిటైర్డ్)**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రక్రియను ఉన్నతమైన బాధ్యతగా భావించాలని సాధారణ ఎన్నికలు – 2024 ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా (రిటైర్డ్) ఆదేశించారు. ఆదివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికలు – 2024 సంసిద్ధతపై జిల్లా ఎన్నికల సాధారణ, పోలీసు పరిశీలకులు, ఎన్నికల వ్యయ పరిశీలకులు, అడిషినల్ ఎస్పీలు, డిఎస్పీలు, తదితరులతో జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్), జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ లతో కలసి ఎన్నికల ప్రత్యేక పోలీసు పరిశీలకులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికలు ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించిన సంసిద్ధతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కఠినంగా వ్యవహరించాలని, రౌడీ షీటర్లు, గొడవకు దిగే వారిపై పూర్తి నిఘా వేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లా అండ్ ఆర్డర్ ను దగ్గర నుంచి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎక్కడ అక్రమ డబ్బు, మద్యం రవాణా జరగకుండా ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. అధికారులు పోలీసులు వారి బాధ్యతలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల కోసం అత్యంత పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని, ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కఠినంగా వ్యవహరించాలన్నారు. తాను 24/7 అందుబా టులో ఉంటానని, ఏ సందేహం వచ్చినా సంప్రదించ వచ్చున్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి మాట్లాడు తూ జిల్లాలో సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలా సంసిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఒక పార్లమెంట్, 8 అసెంబ్లీ నియోజకవర్గాలు, 20,20,366 మంది ఓటర్లు ఉన్నార న్నారు. ఎన్నికల కోసం 2,236 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామ ని, 9 మంది రిటర్నింగ్ అధికారులు, 38 మంది ఏఆర్వోలు, 241 మంది సెక్టర్ అధికారులు, 2,236 మంది బిఎల్ఓ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ పర్సనల్స్ 1, 2 ర్యాండమైజేషన్ పూర్తి చేశామని, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా ఎక్స్పెండిచర్ మానిటరింగ్, మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ అమలు, వల్నరబులిటి మ్యాపింగ్, ట్రాన్స్పోర్టేషన్ అండ్ కమ్యూనికేషన్ ప్లాన్, మైక్రో అబ్జర్వర్ల ట్రైనింగ్, ఐటి అప్లికేషన్లు, పోల్ డే మానిటరింగ్, తదితర అన్ని రకాల అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు సజావుగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల రోజు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్ ల ఏర్పాటు, సీజర్స్ నమోదు, వాహనాల తనిఖీ, కమ్యూనికేషన్ ప్లాన్, తదితర అంశాల గురించి తెలియజేశారు. ఈ సమీక్షలో గుంతకల్లు, తాడిపత్రి, సింగనమల, అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్ సింగ్ అనంతపురం పార్లమెంటు నియోజకవర్గం, జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు సి.అజయ్ నాథ్ ఝ అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల పోలీస్ పరిశీలకులు రవి కుమార్, అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గం కు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే ఐ.ఆర్.ఎస్ (సీనియర్ అధికారి), జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు నితిన్ అగర్వాల్ ఐ.ఆర్.ఎస్, జిల్లాలోని అనంతపురం అర్బన్, రాప్తాడు, సింగనమల, కళ్యాణదుర్గం నియోజక వర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు రాందాస్ టి.కాలే, ఆర్.ఎస్. డిఐజి అమ్మిరెడ్డి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, అడిషనల్ ఎస్పిలు విజయభాస్కర్ రెడ్డి, రామకృష్ణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, ఎస్డిపిఓలు గంగయ్య, శివ భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకట శివారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, పోలీస్ ఇన్స్పెక్టర్లు, పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పక్కాగా నిఘా ఉండాలి – జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

పుట్టపర్తి మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ప్రణాళికబద్ధంగా గట్టి నిఘా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కొండయ్య తో కలిసి ఎక్సైజ్, సెబ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల వేళ జిల్లా వ్యాప్తంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీలు, దాడులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖ అధికారులు పరస్పరం సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలని ఆదేశించారు. జిల్లాలో 8 సబ్ స్టేషన్ లు ఉన్నాయని, ఇప్పటివరకు కొడికొండ, తూముకుంట చెక్ పోస్ట్ లలో మొత్తం 18 కేసులు నమోదు అయ్యాయని, 17 మందిని అదుపులోకి తీసుకొని 4 వాహనాల ద్వారా 97.76 లీటర్ల కర్ణాటక లిక్కర్ ను సంబంధిత శాఖ అధికారులు స్వాధీనం చేసుకు న్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని తాత్కాలిక సరిహద్దు చెక్ పోస్ట్ లలో కట్టుదిట్టమైన నిఘాను పెంచి, అక్రమ మద్యం రవాణాను అరికట్టాలని, విస్తృతంగా దాడులు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో సెబ్ ద్వారా ధర్మవరం, సికె పల్లి, పెనుగొండ, పుట్టపర్తి, హిందూపురం, కదిరి, తనకల్లు, మడకశిర తదితర ప్రాంతాల్లో మొత్తం 385 మందిని బైండోవర్ చేసి,6334 లీటర్ల నాటు సారా, 3529 లీటర్ల కర్ణాటక లిక్కర్,324 లీటర్ల ఆంధ్ర లిక్కర్ ను సంబంధిత అధికారులు స్వాధీనం చేసుకున్నారని, ఈ మొత్తం మద్యం విలువ రూ. 45,97, 705 అని సంబంధిత శాఖ గణాంకాలు చెబుతున్నా యని తెలిపారు. మద్యం దుకాణాలలో రోజు వారి అమ్మకాలపై తనిఖీలు నిర్వహించి స్టాక్ ఇతర వాటిని పరిశీలించాలని ఆదేశించారు. సమస్యాత్మకంగా ఉండే మద్యం దుకాణాలపై పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఎక్సైజ్ శాఖ ద్వారా లిక్కర్ షాపుల మ్యాపింగ్ చేపట్టి ప్రత్యేక ఆపరేషన్లను చేపట్టి డిపో నుంచి లిక్కర్ షాపులకు పంపుతున్న సమయ వేళలను పరిశీలించాలన్నారు. జిల్లాలో మద్యం దాచిన ప్రాంతాలను వెతికి పట్టుకోవాలన్నారు. సమర్థవంతమైన ప్రణాళికతో సరిహద్దు ప్రాంతాల్లో గట్టి చర్యలు చేపట్టేలా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బాలకృష్ణన్, సబ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి సుబ్రహ్మణ్యం, సెబ్ సీఐలు కన్నయ్య, మోహన్ రెడ్డి, జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ లలితా దేవి నాగేంద్రమ్మ ,శ్రీనివాసులు లు పాల్గొన్నారు.